


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 121 | కర్నూలు | బుధవారం 28 మే 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది



**కడపలో తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నాం**
**సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం**
**ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం బాగా కలిసి వచ్చింది**
**పీక కోస్తున్నా.. జై తెలుగుదేశంఅన్న చంద్రయ్య మనకు స్ఫూర్తి**
**మహానాడు వేదికగా అధ్యక్షుడు చంద్రబాబు తొలి పలుకులు**



కడప,మే27(శ్రీచక్ర) : దేవుని గడపలో జరిగే ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం. ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం. కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పసుపు పండుగ మహానాడు మంగళవారం ఉదయం కడపలో ఆరంభమైంది. ప్రాణ సమానమైన టీడీపీ కుటుంబ సభ్యులందరికీ స్వాగతం అంటూ కడప మహానాడులో సీఎం చంద్రబాబు నాయుడు తన ప్రసంగాన్ని ఆరంభించారు. కడప గడ్డపై తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నామని, దేవుని కడపలో జరిగే మహానాడు చరిత్ర సృష్టించబోతోందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం. ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం వల్ల కూడా మనకు కలిసి వచ్చింది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. పాలన అంటే హత్య రాజకీయాలు, వేధింపులు, తప్పుడు కేసులు కాదు. విధ్వంసం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రశ్నించిన కార్యకర్తలని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. పీక కోస్తునా చంద్రయ్య జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలాడు. ఆయనే మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే పార్టీని నడిపిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా కార్యకర్తల్లో అదే జోరు. ఏమీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే విజయం సాధ్యమైందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని సీఎం తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం అని, ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 'రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిలో ఉండేది. తిరుమల తొలిగడప కడపలో ఈరోజు మహానాడు చేసుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సభ ప్రారంభమైంది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది.

# అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం



**నేరస్థులు ఎక్కడున్నా వదిలి పెట్టం**
**ఆసల్యమైనా శిక్ష నుంచి తప్పించుకోలేరు**
**మహిళా సాధికారతకుప్రత్యేక కృషి**
**నిజాయితీ రాజకీయాలే తెలుగుదేశం ఆస్తి**
**ఏపార్టీలో అయినా టిడిపి వర్సిటీ విద్యార్థులే**
**మహానాడు వేదికగా ఘాటు హెచ్చరికచేసిన చంద్రబాబు**

కడప,మే27(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఏపీలో నేరస్తులకు చోటు లేదని, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామన్నారు. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం అని, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీలేని పోరాటం చేశాం అని.. అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మూడు రోజుల పాటు మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడారు.ఈ రాష్ట్ర దశ దిశా మార్చే కార్యక్రమాలు చేపడతాం. తండ్రి ఆస్తిలో బాలికలకు హక్కు దగ్గర నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకు మహిళలకు పెద్దపీట వేశాం. రాజకీయ పాఠశాలలో నేను కూడా నిత్య విద్యార్థినే. నేను ఒక సైనికుడిని, నిరంతరం పోరాటం చేస్తా. మీరు, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయ గలుగుతాం. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తుంది. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాటం చేశాం. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏ పార్టీలో చూసినా టీడీపీ పార్టీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారు. కేంద్రంలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. దేశంలోనే అన్ని పార్టీలు మనల్ని చూసి బీసీలను గుర్తించేలా వచ్చారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. కడపలో జరుగుతున్న ఈ మహానాడు ఒక చరిత్రను తిరగరాస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. జల హారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడం కోసమే నదులు అనుసంధానం చేపట్టాం. హైటెక్ సిటీతో హైదరాబాదులో ఆనాడు నేను ఐటీని ప్రారంభించాను. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. విజన్ ఆంధ్రతో 2047లో తీసుకొస్తాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీ-డపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది

# అవినీతికి పెద్దనోట్లే అడ్డంకి

**రూ.500 నోట్లను రద్దుచేయాలి**
**డిజిటల్ లావాదేవీలకు మార్చాలి**
**అప్పుడే దేశంలో అవినీతి తగ్గుతుంది**
**మహానాడు వేదికగా చంద్రబాబు వ్యాఖ్యలు**


కడప,మే27(శ్రీచక్ర) : భారతదేశంలో మళ్లీ పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పెద్ద నోట్ల రద్దుతో దేశంలో అవినీతి తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం చలామణిలో ఉన్న రూ.500 నోట్లను కూడా రద్దు చేసి.. ఆర్థిక లావాదేవీలను డిజిటల్‌లోకి పూర్తిగా మారిస్తేనే అవినీతిని రూపుమాప వచ్చన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నర్స్ తీసుకొచ్చాం అని, ఇది ఒక గేమ్ చేంజర్ అని చెప్పారు.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం అని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు 2025లో సీఎం ప్రసంగించారు. అన్నదాతకు రూ.20,000 ఇస్తున్నాం. మూడు విడతలుగా రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు శుభవార్త చెబుతూ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం. ప్రభుత్వ పనితీరు పైన కూడా ఎప్పటికప్పుడు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతాం. పనిచేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. అన్ని పెద్ద పెద్ద నోట్లు రద్దు చేయాలి, అప్పుడే ఈ దేశంలో పూర్తిగా అవినీతి నశిస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి పూర్తి చేస్తాం. రాయలసీమ సమగ్ర అభివృద్ధి నా బాధ్యత. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఫ్యాక్షన్‌ను అంతం చేశాం. పోయిన ఐదు సంవత్సరాలలో ఇరిగేషన్ కోసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. హంద్రీనీవా కాలవ పనులు ఏడదిలో పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. కడపలో కొప్పర్తి, కర్నూలులో ఓర్వకల్‌ను పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తా. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతా. దేశంలో ఆంధప్రదేశ్ నంబర్ వన్‌గా నిలిపేందుకు నిరంతరం పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# మహానాడు పేరు అంటేనే తెలుగుదేశం

**ఈ వేడుక విజయవంతం కావాలి**
**ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్**

అమరావతి,మే27(శ్రీచక్ర) తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు ఒక చారిత్రక రాజకీయ వేడుక అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మహానాడు... ఈ పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది 'తెలుగుదేశం' పార్టీనే అని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడి పోయిందని ప్రతి ఏటా జరిగే మహానాడు వేడుక అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. రాయలసీమ గడ్డపై... కడపలో అంగరంగ వైభవంగా జరిగే మహానాడు చారిత్రక రాజకీయ పండుగ అని వెల్లడించారు. ఈ శుభవేళ తన పక్షాన, జనసేన పార్టీ పక్షాన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌లకి పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులకు శుభాభినందనలు తెలిపారు.

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం



**1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాకిది ఉగ్రబాటే**
**పిఓకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు**
**అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది**
**గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది**
**ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది**
**రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ**

గాంధీనగర్,మే27((శ్రీచక్ర) : భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పీఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు.

## భారత నాణ్యతా ప్రమాణాలు భేష్ ఇండియన్ స్టాండర్డ్స్ గవర్నింగ్ కౌన్సిల్‌లో నాదెండ్ల

న్యూఢిల్లీ,మే27(శ్రీచక్ర) :: నాణ్యతా ప్రమాణాల విషయంలో భారత్ అగ్రభాగానుందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. భారత ప్రమాణాలు ఇప్పుడు ప్రపంచ ప్రామాణికంగా మారుతున్నాయని నాదెండ్ల మనోహర్ అన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. త్వరలో బులియన్ హాల్ మార్కింగ్ ప్రారంభిస్తామని, వెండి ఆభరణాలపై హాల్ మార్కింగ్ కోసం విధాన ప్రకటన చేస్తామని కేంద్రమంత్రి తెలిపారని నాదెండ్ల మనోహర్ చెప్పారు. భారత దేశంలో ప్రమాణాల పరిరక్షణ, నాణ్యత నియంత్రణ, వినియోగదారుల న్యాయ హక్కుల పరిరక్షణలో బీఐఎస్ పాత్ర స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు. 2014-15లో భారత్‌లో కేవలం 2,000 స్టాండర్డ్స్ మాత్రమే ఉన్నాయని.. 2025 నాటికి ఆ సంఖ్య 23,000లకు చేరిందన్నారు. ప్రమాణీకరణ సంఖ్యను 55వేలకు పెంచడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# పేదలకు అండగా నిలిచింది తెలుగుదేశమే

**తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ టిడిపి**
**భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదించిన లోకేశ్**

కడప,మే27(శ్రీచక్ర) : పేదలకు కడుపు నిండా భోజనం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. కడపలో నిర్వహించిన మహానాడులో ఆయన మాట్లాడారు. తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ తెదేపా అని అన్నారు. మనకు ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్త కాదు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా. అవి 1. తెలుగుజాతి విశ్వఖ్యాతి, 2. యువగళం, 3. స్త్రీశక్తి, 4. పేదల సేవల్లో సోషల్ రీఇంజినీరింగ్, 5. అన్నదాతకు అండగా, 6. కార్యకర్తలే అధినేత. అన్ని రంగాల్లో మన తెలుగువారు ప్రపంచంలోనే ముందుండాలి. పని చేసేవారిని ప్రోత్సహిస్తాం.ఎత్తిన పసుపు జెండా దించకుండా కార్యకర్తలు పార్టీకి కాపలా కాశారు. అందుకు ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానని అన్నారు. . ఎన్టీఆర్.. పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది. తెలుగు వాళ్లు ఎక్కడ ఇబ్బంది పడినా స్పందించేది మన పార్టీనే. ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు ఎప్పటికప్పుడు నేతలు, కార్యకర్తలు కష్టపడాల్సిందే. ప్రణాళికలు సిద్ధం చేసి.. మహానాడులో చర్చించి నిర్ణయాలు తీసుకుందాం. తెలుగువారి ఆత్మగౌరవం పార్టీ సిద్ధాంతం అని లోకేశ్ తెలిపారు. పేదరికం లేని సమాజం టీడీపీ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో కూడా మార్పు రావాలని, మహానాడు వేదికగా మరో 40 సంవత్సరాలు పార్టీ నడపడానికి కావలసిన అంశాలపై చర్చించాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారు

# కడపలో అట్టహాసంగా టిడిపి మహానాడు

**జెండా ఆవిష్కరించి ప్రారంభించిన చంద్రబాబు**
**తెలుగుదేశం జెండా..జాతికి అండ అన్న అచ్చన్నాయుడు**

కడప,మే27(శ్రీచక్ర) అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. కడప అంతటా పసుపుమయమయ్యింది. మూడురోజుల పాటు జరిగే మహానాడుకు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, కేశవ్, అనిత తదితర నేతలుమాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చంద్రబాబు ఫొటో ప్రదర్శన, రక్తదాన శిబిరాల్ని ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి , పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు.

# సంపాదకీయం

## కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?

విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటీల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు.ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణా లకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి.

## ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు

**పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకున్న గొప్ప నాయకుడు నారా లోకేష్**

**ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాంకడప మహానాడులో పేర్కొన్న మంత్రి టి.జి భరత్**



కడప, మే 27(శ్రీచక్ర): సీఎం చంద్రబాబు నాయుడు లాంటి నాయకత్వం ఉండటం మన అదృష్టమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. టీజీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే ఒక పెద్ద బ్రాండ్. దేశ విదేశాల్లో ఆయన గురించి ఎంతో మంది గొప్పగా చెప్పుకుంటారు. అలాంటి వ్యక్తి సీఎంగా ఉండటం ఏపీ ప్రజలకు గొప్ప వరం. ఇక మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసేటప్పుడు వారం తర్వాత పాదయాత్ర ఉండదు అన్నారు.. కానీ పట్టుదలతో దాదాపు 3 వేల కి.మీ. పైగా ఆయన పాదయాత్ర చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ఎంతో నేర్చుకున్నారు. వారి కష్టాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసు. నేడు టీడీపీ ప్రభుత్వం వచ్చాక స్వాతంత్ర్యం వచ్చిందని పారిశ్రామికవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ ఏడాదిలో మనం సాధించాం. రానున్న నాలుగేళ్లలో భారీగా పెట్టుబడులు తీసుకొస్తాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి అన్నివిధాలా ప్రోత్సహించి త్వరగా అనుమతులు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నాం. ఎన్నికల్లో మాటిచ్చిన విధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.



## పవన్ కళ్యాణ్ సినిమా విడుదల పై ఎగ్జిబిటర్స్ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

ఎమ్మిగనూరు, మే, 27 (శ్రీ చక్ర):–ఎమ్మిగనూరు తాలుకా మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ అధ్యక్షులు మరియు తాలుకా జనసేన పార్టీ నాయకులు బిసి.నాగరాజు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో మా జనసేనాధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినిమాలు విడుదలకు సంబంధించి సినిమా థియేటర్స్ ను మూసివేయాలని సినిమా సంస్థ ఎగ్జిబిటర్స్ తీసుకున్న నిర్ణయం సమంజసమైనది కాదని పేర్కొన్నారు. ఇలా విడుదలకు ముందు వీరు తీసుకున్న ఈ నిర్ణయం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ రోజు చిత్ర పరిశ్రమ జీవం పోసుకుంటుందంటే దాని వెనక మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ కృషి ఎంతో ఉందని తెలిపారు. కావున ఇకనైనా పవన్ కళ్యాణ్ సినిమా విడుదల విషయంలో ఎగ్జిబిటర్స్ తీసుకున్న థియేటర్స్ బంద్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేదంటే ఫ్యాన్స్ మరియు జనసైనికుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ పాల్గొన్నారు.




## ఎమ్మిగనూరు నుండి జాలవడి మీదుగా కమ్మలదిన్నె వరకు రోడ్డు వేయరా...?

**నిద్రమత్తులో జోగుతున్నా ఆర్‌అండ్ బి అధికారులు, పభుత్వాలు మారిన ఆర్అండ్ బి రోడ్లు మారవా, ఏ ప్రభుత్వం వచ్చినా కూడా మా బ్రతుకులు అంతేనం టున్నజాలవడి,కమ్మలదిన్నె గ్రామస్తులు ఆవేదన, ఎమ్మిగనూరు నుండి జాలవడి మీదుగా కమ్మలదిన్నె వరకు ఆర్ అండ్ బి రోడ్డు వేయాలంటే అధికార పక్షానికి "తూ" అనిపిస్తుందేమోనని అన్నదాతల ఆందోళన, ఎమ్మిగనూరునుండికమ్మలదిన్నెగ్రామం వరకు వెళ్లాలంటే నరకం అనుభవించాల్సిందే.. !,**




ఎమ్మిగనూరు,మే, 27( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి జాలవడి, కమ్మలదిన్నె మీదుగా కోసిగి, ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానానికి వెళ్లే రోడ్డు మార్గాలను చూస్తే "తూ" అనిపిస్తుందని పలు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు నోట మాటలివి. ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె గ్రామం వరకు రోడ్డు వేయండి మహా ప్రభు అని ఆర్ అండ్ బి అధికారులకు, అధికారపక్ష నాయకులకు పలుమార్లు విన్నవించిన కూడా ఫలితం లేకుండా పోయిందని రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె గ్రామం వరకు ఆర్ అండ్ బి రహదారి మీదుగా వెళ్లాలంటే పలు మండల,గ్రామీణ ప్రాంత రైతులు వాహన చోదకులు, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ బస్సులు పూర్తిగా నరకం అనుభవించి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు గ్రామీణ ప్రాంతా రైతులు, మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన ప్రజలు తలరాతలు మార్చడం చేతకానితనానికి ఇదే నిదర్శనం అంటూ పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన, పార్టీలు మారినా కూడా ఆఖరికి ప్రభుత్వ అధికారులు మారినా కూడా ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె గ్రామం వరకు రోడ్డు వేయాలని తెలిసిన కూడా ఎందుకో వారికి రోడ్డు వేయడం మనసు ఒప్పుకోవడం లేదనిపిస్తుందేమోనని పలువురు గ్రామీణ ప్రాంత రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి పెద్దకడబూరు,కోసిగి, కౌతాళం మండలాలకు వెళ్లే ప్రధాన రహదారి అయినా కమ్మలదిన్నె గ్రామం వరకు తారు రోడ్డు మొత్తం పూర్తిగా గుంతలు, గుంతలుగా ఏర్పడి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా తీవ్ర అస్తవ్యస్తంగా ఉండడంతో ఎమ్మిగనూరు నుండి కోసిగి, ఉరుకుందకు వెళ్లడానికి ప్రతిరోజు తిరిగే ఎమ్మిగనూరు ఆర్టీసీ బస్సులు రిపేర్ కు వచ్చి పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో బస్సులు ఎమ్మిగనూరు నుండి జాలవడి,కమ్మలదిన్నె మీదుగా తిరగడంతోనే ఎమ్మిగనూరు డిపోలోని బస్సులన్నీ పూర్తిగా రిపేర్ కు వచ్చి, ధ్వంసమై టైర్లు,టూపులు పగిలిపోతున్నాయని పలువురు ఆర్టీసీ సిబ్బంది వాపోతున్నారు. ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె వరకు తారు రోడ్డు వేయాలంటేనే ఆర్ అండ్ బి అధికారులు పూర్తిగా నిద్రమత్తులో జోగుతు, ఎమ్మిగనూరులో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కార్యాలయానికె పరిమితమవడం విశేషం. అటు అధికారపక్షం,ఇటు ప్రతిపక్ష పార్టీ నాయకులు కానీ ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె గ్రామం వరకు వరకు శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రం వెళ్లే ప్రధాన రహదారి గురించి పూర్తిగా గుంతలు,గుంతలు వడి ధ్వంసమైన కూడా మా నియోజకవర్గంలోని పూర్తిగా ధ్వంసమైన రోడ్లు ఉన్నాయి,రోడ్లు వేయండి మహా ప్రభు అని ఒక్కసారంటే, ఒక్కసారి అసెంబ్లీలో ప్రస్తావించిన దాఖలాలు ఏమైనా ఉన్నాయా అని రెండు గ్రామాల ప్రజలు, రాజకీయ విశ్లేషకులు,ప్రముఖులు, రైతు కూలీ సంఘం నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా ఆగస్టు నెలలో నెల రోజులు పాటు జరిగే శ్రీ శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాలకు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుండి భారీగా వాహనాలను తీసుకొని భక్తులు తమ మొక్కలను తీర్చుకోవడానికి భక్తులు భారీగా తరలి రావడంతో ఇప్పటికే రోడ్లన్నీ పూర్తిగా పెద్ద,పెద్ద గుంతలు ఏర్పడి పూర్తిగా ధ్వంసం అవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఉరుకుంద ఈరన్నకు వచ్చే భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె గ్రామం వరకు ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా గుంతలు, గుంతలు పడి ధ్వంసం కావడంతో, వర్షం వస్తే చిత్తడి,చిత్తడిగా మారడంతో అధికారులు, అధికార పార్టీ నాయకులు చుట్టూ ప్రక్కల గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న బాధలను దృష్టిలో ఉంచుకొని రోడ్డుపై వెళ్లాలంటేనే నరకం అనుభవిస్తున్న ప్రజల సమస్యలను తెలుసుకున్న అధికార పార్టీ నాయకులు, ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు తమ వంతుగా సహాయ శక్తుల ప్రభుత్వంపై పూర్తిగా ఒత్తిడి తేవాలని పలువురు గ్రామీణ ప్రాంతా రైతులు, రైతు కూలి సంఘం నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆపదలో ఉన్న ఆటో డ్రైవర్‌కు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ రూ. 25,000 ఆర్థిక సహాయం




భీమవరం మే 27 శ్రీ చక్ర ఇటీవల భారీ వర్షానికి ఆటోపై చెట్టు కూలిన ఘటనలో ఆర్థికంగా నష్టపోయిన ఆటో డ్రైవర్‌కు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అండగా నిలిచారు. భీమవరం నరసయ్య అగ్రహారానికి చెందిన ఆటో డ్రైవర్ ఏలూరి వినోద్ కుమార్‌కు ఆటో మరమత్తుల నిమిత్తం తన వంతు ఆర్థిక సహాయం గా 25,000 అందజేశారు. వర్షాలకు చెట్టు ఆటో పైన కూలిపోవడంతో వినోద్ కుమార్ ఆటో తీవ్రంగా దెబ్బతింది. ఆటో రిపేరుకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్ వినోద్ పరిస్థితి స్థానిక బీజేపీ నాయకులు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన మానవత్వంతో వెంటనే స్పందించి తన వ్యక్తిగతంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కలిదిండి వినోద్ వర్మ, భీమవరం నియోజకవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, బిజెపి నాయకులు షేక్ మొహిద్దిన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఉన్నత విద్య అభ్యసించాలి



మంత్రాలయం, మే 27(శ్రీచక్ర) :బాలికలు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని సిడిపిఓ నరసమ్మ అన్నారు. మంగళవారం రాఘవేంద్ర నగర్ నాలుగవ అంగన్వాడి సెంటర్ నందుకిషోర్ వికాస్ వేసవి సెలవుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడతూ, మే 2నుంచి నుంచి జూన్ 10 వరకు అన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించబడుతాయన్నారు. బాలికల ఉన్నత విద్య నైపుణ్యాలు, కెరియర్ మార్గదర్శకాలు,సైబర్ నేరాలు, ఆన్లైన్ భద్రత మరియు వివిధ సమస్యల గురించి సిడిపిఓ కె.నరసమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి వీర గోవిందమ్మ, పి హెచ్ సి జ్యోతి, మహిళా పోలీస్ శాంతి, అంగన్వాడి టీచర్ బి.వి.శ్వేత,ఆశా సుజాత, కే లలిత మరియు ఆయాలు, కిషోర్ బాలికలు, వి వి కే మహిళా సంఘం లీడర్స్ హాజరైనారు.

## మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మోడరన్ అధినేత



రామచంద్రపురం,మే27(శ్రీచక్ర)రామచంద్రపురంపట్టణంనూతన మునిసిపల్ కమిషనర్ గా భాధ్యతలు స్వీకరించిన కె.వెంకట రాజా రాజేశ్వరరాజుతో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మునిసిపల్ కమిషనర్ గత నాలుగున్నర దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులు అందజేయడమే కాకుండా, సుమారు లక్ష మంది విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల ద్వారా డాక్టర్ జి. వి. రావు విజేతలుగా తీర్చిదిద్దిన వైనాన్ని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం మునిసిపల్ కమిషనర్ స్పందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి, ప్రత్యేకించి బాలికల విద్యను ప్రోత్సాహిస్తూ,తన వంతు కృషి చేస్తున్న మోడరన్ అధినేత జి.వి.రావు అభినందనీయులని ఈసంధర్భంగా పేర్కొన్నారు.ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని జి. వి. రావు కి మునిసిపల్ కమిషనర్ ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. జి. వి. రావు స్పందిస్తూ సన్నద్ధత వ్యక్తం చేసారు.

శ్రీచక్ర
బుధవారం 28 మే 2025

## నగర సుందరీకరణను పాడు చేస్తే కఠిన చర్యలు: నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, మే 27 (శ్రీచక్ర): నగరంలో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తులపై పోస్టర్లు, బ్యానర్లు అతికించి నగర సుందరీకరణను పాడు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కూడళ్లలపై, డివైడర్ల మధ్యలోని స్తంభాలపై, గోడలపై బ్యానర్లు, పోస్టర్లు అతికించడం వల్ల, లక్షలాది ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణను పాడు చేస్తున్నారని పేర్కొన్నారు. కావున రాజకీయ పార్టీలు, మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఎవరైనా అతిక్రమించి నగర సుందరీకరణకు ఆటంకం కలిగిస్తే, వారిపై మున్సిపల్ కౌన్సిల్ సి.ఆర్.నెం: 78 ప్రకారం జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా అనుమతి లేకుండా ప్రైవేటు ఆస్థులపై పోస్టర్లు బ్యానర్లు అతికించినా చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.

## ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### తూకాల్లో తేడాలు ఉండకూడదు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, మే 27 (శ్రీచక్ర): ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక చాణిక్యపురి కాలనీలో ఉన్న సివిల్ సప్లయిస్ మండల స్థాయి స్టాక్ పాయింట్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ పి షాప్ లకు సరఫరా చేసే రేషన్ సరుకుల నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడీలకు సరఫరా చేసే టేక్ హోమ్ రేషన్ కి సంబంధించిన కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్ లను పరిశీలించారు. తూకాలు వేసే యంత్రాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్స్ లో ఏ ఏ వస్తువులు ఎంత స్టాక్ ఉన్నాయని రిజిస్టర్ల ను పరిశీలించారు.తనిఖీలుఎలా జరుగుతున్నాయి, నెలలో ఎన్ని సార్లు తనిఖీలు చేశారు అని కలెక్టర్ ఆన్లైన్ రిపోర్ట్ ద్వారాపరిశీలించారు..రెవెన్యూ, సివిల్ సప్లైస్ అధికారులు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..తూకాల్లో తేడాలు ఉండకూడదని, ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో సివిల్ సప్లిస్ డిఎమ్ నాగసుధ, డీఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి -మండల ప్రత్యేక అధికారి నారాయణమూర్తి



మంత్రాలయం , మే 27,(శ్రీచక్ర) : యోగాంధ్ర కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి నారాయణమూర్తి అధికారులకు సూచించారు .మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయంలో మండల పరిషత్ భవనంలో ఎంపీడీవో నూర్జహాన్ నేతృత్వంలో సచివాలయాల ఉద్యోగుల జరిగిన యోగ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలకు యోగ ఆసనాలపై అవగాహన కల్పించడంతో పాటు వీలైనంత ఎక్కువ మందిని పాల్గొనేలా చూడాలన్నారు. మంత్రాలయంలో రెండు రోజులపాటు యోగా శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగాంధ్ర శిక్షణ నోడల్ అధికారి మహతి ఎంఈఓఖాజా మోహినిద్దీన్ ,యోగ శిక్షకులు, నరసింహులు, సూరజ్, నరసింహారాజు, రవీంద్ర, బసవరాజు , సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్థవంతంగా అమలు చేయాలిజిలా కలెకర్ పి. రంజిత్ బాషా





కర్నూలు, మే 27 (శ్రీచక్ర): జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు..మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు.కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హ్వాళగుంద మండలం లోని హ్వాళగుంద, కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ గ్రామాల్లో పక్కా గృహాలు, రోడ్లు, జల జీవన మిషన్ ద్వారా నీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, ఆయుష్మాన్ కార్డులు, అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, ఒఖఉ కనెక్షన్లు, వ్యవసాయ.విద్యుదీకరణ, హాస్టళ్ల ఏర్పాటు, ఆయుష్ శాఖ ద్వారా పోషణ వాటికలు, నైపుణ్య అభివృద్ధి, నూతన వ్యవసాయ విధానాలకు ప్రోత్సాహం, పశు సంవర్ధక కార్యక్రమాలు, మత్స్య సంపద అభివృద్ధి, ఇంటర్నెట్ సేవలు తదితర అభివృద్ధి పథకాలను అమలు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు..జూన్ 15 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని, 17 శాఖల ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ పూర్తి స్థాయిలో అమలు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తులసిదేవి జెడ్పి సీఈవో నాసారరెడ్డి హౌసింగ్ పీడీ చిరంజీవి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి డిఇఓ శామ్యూల్ పాల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, డ్వా మా పీడీ వెంకటరమణయ్య, ఎల్ డి ఎం రామచంద్రరావు, డిఎంహెచ్వో శాంతి కళ, ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఎస్ ఓ రఘువీర్, డిఎం సివిల్ సప్లైస్ నాగసుధ తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలి

### పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి శిశుగృహ చిన్నారులకు డైరీ మిల్క్ చాక్లెట్లు అందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మే 27 (శ్రీచక్ర): శిశు గృహ కేంద్రంలో ఉన్న పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని, కుటుంబ వాతావరణంలో పెంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక సి క్యాంప్ లో ఉన్న శిశు గృహ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ శిశు గృహ లో ఉన్న సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు. శిశు గృహ అంతా కలియ తిరిగారు..లివింగ్ రూమ్,ఫీడింగ్ రూమ్,వంట గది, టాయిలెట్ లు, కంప్యూటర్ గది, ఆఫీస్ రూమ్ అన్నీ పరిశీలించారు..శిశు గృహ లో ఉన్న పిల్లలతో వారికి డైరీ మిల్క్ చాక్లెట్లు అందించారు.ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గృహ లో ఉన్నారు, ప్రతి రోజు పిల్లలను డాక్టర్ పరీక్షిస్తున్నారా? వారికి పాలు ,ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. శిశు కేంద్రం ప్రారంభం అయినప్పటినుండి ఎంతమంది పిల్లలు ఉన్నారు, ఇప్పటివరకు ఎంతమందిని దత్తత ఇచ్చారు, పిల్లలను చూసుకోవడానికి రాత్రి సమయంలో ఎవరు ఉంటారు అని కలెక్టర్ శిశు కేంద్ర ఇంచార్జి మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు. శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం స్పందిస్తూ శిశు గృహ కేంద్రం 2006 సంవత్సరంలో ప్రారంభం అయిందని, 2006 సంవత్సరం నుండి ఇప్పటివరకు 132 మందిని దత్తత ఇవ్వడం జరిగిందని, అందులో ఇతర దేశాలకు 17 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు.... ఇప్పుడు ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిలు,ఒక అబ్బాయి ఉన్నారని తెలిపారు. ఒక అమ్మాయి మాట్లాడడానికి ఇబ్బందిగా ఉందని అధికారులు తెలుపగా స్పీచ్ థెరపీ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. డాక్టర్ వారానికి ఒక సారి వస్తారని, పిల్లలకు ఆరోగ్యం బాగోలేకుంటే క్రమం తప్పకుండా వస్తారని తెలిపారు. కలెక్టర్ శిశు గృహ కేంద్రంలోని లివింగ్ రూమ్ ను, కిచెన్ ను, బాత్రూమ్ లను పరిశీలిస్తూ శిశు గృహ సేవలు భేష్ గా ఉన్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు... పిల్లల విషయంలో ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు..శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శిశు గృహ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పిల్లలను దత్తత ఇవ్వడానికి ఆన్లైన్ పోర్టల్ లో వారి డేటా ను ఎంట్రీ చేశారా అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. దత్తత ఇచ్చిన తరువాత పిల్లలు ఏ విధంగా ఉన్నారు అని ఫాలో అప్ చేస్తున్నారా?? అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిశు గృహ కేంద్రంలో డ్రైనేజ్ సమస్య, ఫ్లోరింగ్ బాగోలేదని, భవనానికి పెయింటింగ్, భవన మరమ్మతులు చేయించాలని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అందుకు సంబంధించిన ఎస్టిమేట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఎస్టిమేట్ చేయించి పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ను ఆదేశించారు. ఇంతకి మించిన మెరుగైన భవనం ఏ, బి, సి క్యాంప్ క్వార్టర్ లలో ఉంటే చూడాలని, వాటిని కేటాయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద, శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధన ద్వారా ఆరోగ్యం:నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు




కర్నూలు, మే 27 (శ్రీచక్ర): యోగా సాధన ద్వారా ఆరోగ్యం లభిస్తుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నుండి కొండారెడ్డి బురుజు వరకు నిర్వహించిన మాస్ ర్యాలీని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యోగా ను అందరికీ అందించాలి అనే బృహత్తరమైనటువంటి ఆశయముతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం మన రాష్ట్రంలో గౌరవ ప్రధానమంత్రి గారి సమక్షంలో విశాఖపట్నం సముద్ర తీర ప్రాంతంలో ఐదు లక్షల మందితో ఒకే సమయంలో ఒకే వేదికపై సాధన చేస్తూ ఒక ఈవెంట్ ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంలో దానికి రాష్ట్రంలో ఉన్న ప్రజలందరిని గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కార్పొరేషన్లు అన్ని ప్రాంతాలలో ఉన్నటువంటి రెండు కోట్ల మంది రాష్ట్ర ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ ఉన్నది. యోగ కార్యక్రమంలో భాగంగా ఒక నెల రోజులపాటు యోగ పై అవగాహన, అభ్యాస కార్యక్రమాలు చేయడానికి ప్రణాళిక ను కూడా ప్రకటించిందని, మే 21వ తేదీ కర్టన్ రైజర్ తో ఈవెంట్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో పాటు కర్నూలు నగరంలో కూడా మే 21 తారీఖున ప్రజలందరిని భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాలను ప్రారంభించుకున్నామన్నారు. ఈ నెల రోజులలో ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ద్వారా యోగ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈరోజు చిన్నారులను, పెద్దలను, వయోవృద్ధులను, ఉద్యోగులు, వ్యాపారస్తులు, తదితర అన్ని వర్గాల వారిని అందరిని భాగస్వాములు చేస్తూ ఒక మెగా ర్యాలీని కూడా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో యోగా గురువుల చేత మాస్టర్ ట్రైనర్స్ కి ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందని, అన్ని మండలాలకి, మున్సిపల్ కార్పొరేషన్ లకి, మాస్టర్ ట్రైనర్స్ ను పంపించడం జరుగుతుంది, ఈరోజు నుండి ఐదు రోజులపాటు ఈ మాస్టర్ ట్రైనర్స్, ప్రణాళిక బద్ధంగా ఐదు రోజులపాటు ట్రైనర్స్ కు శిక్షణ కూడా ఇస్తున్నారని అన్నారు, ఈ ట్రైనర్స్ కు తర్ఫీదు ఇచ్చి వారి ద్వారా జూన్ రెండో తారీకు నుండి మరో ఐదు రోజులపాటు వారి వారి ప్రాంతాల్లో గ్రామా పంచాయితీ లలో, వార్డులలోని, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేసిందని అన్నారు. ప్రభుత్వం తలపెట్టినటువంటి మంచి కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగా అన్నది చాలా ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. ఇది భారతీయులు కనుగొన్నటువంటి ఒక గొప్ప నైపుణ్యమైనటువంటి విద్య దీన్ని ప్రపంచ ప్రజలందరికీ పరిచయం చేస్తూ 10 సంవత్సరాల ముందుగానే అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజలందరికీ తెలియజేసేలా చేయడం జరిగింది. దానిలో భాగంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు,2025 వ సంవత్సరం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా ఈ యోగా ను ప్రతి ఒక్కరు నేర్చుకొని అభ్యాసం చేసుకుంటే వారికి ఆరోగ్యం బాగా ఉంటుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోడీఎస్ఓ రాజా రఘువీర్, సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డిఎస్డిఓ భూపతి రావు, డి ఆర్డిఏ...పీడీ రమణారెడ్డి, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, ఫిషరీస్ ఏడి రంగనాథ్ బాబు,ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానవజాతి మనుగడకు శ్రీమద్రామాయణం ఎంతో అవసరం

### బ్రాహ్మణకొట్కూరు నందు ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే



నందికొట్కూరు, మే 27 (శ్రీచక్ర): మానవజాతి మనుగడకు శ్రీమద్రామాయణ ఆవశ్యకత ఎంతో ఉన్నదని, నాటికీ నేటికీ, యావత్ సమాజాన్ని ప్రభావితం చేసిన, చేస్తూఉన్న గ్రంధరాజం శ్రీమద్రామాయణమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు మండలం, బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నందు ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. తదనంతరం తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంలోని వివిధ పాత్రలను గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నిర్వాహకులు దేగ శ్రీనివాసులు, శ్రీ రామకృష్ణ సేవా ఆశ్రమం నిర్వాహకులు యం.తిరుమలయ్య, కృష్ణాచారి, శంకరాచారి, జనార్ధనాచారి, మఠం సేవ సేవకులు డి. ఆదినారాయణ, నరేశ్ బాబు, గోవర్ధనమ్మ తో పాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నది.



## మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి కార్యకర్తలు..

వెల్దుర్తి మే 27 (శ్రీ చక్ర) : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి ఆర్టీసీ బస్సుతో మంగళవారం తరలి వెళ్లారు. మండలంలోని సిద్ధన గట్టు , కొత్తూరు గ్రామాలకోట గ్రామాల నుండి మాజీ ఎంపీపీ టిడిపి నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం బుధవారం గురువారం జరిగే మహానాడు కార్యక్రమానికి వేలాదిగా టిడిపి కార్యకర్తలను తరలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొడాలికి బిగ్ షాక్

విజయవాడ, మే 27, మాజీ మంత్రి కొడాలి నానికి బిగ్ షాక్ తగలనుంది. నేడో, రేపు కొడాలి నాని అరెస్టు కానున్నట్లు తెలుస్తోంది. కేసుకు విచారణకు సహకరించకపోవడం, పారిపోతాడనే కారణంతో ఇప్పటికే కొడాలి నానిపై లుక్ అవుట్ వారెంట్ జారీ చేశారు. అయితే కొడాలి నాని గత కొంత కాలం నుంచి అనారోగ్యం బారిన పడటంతో చికిత్స తీసుకుంటున్నాడు.కొడాలి నానిపై ఇప్పటికే కేసులు ఉన్నాయి. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అలాగే వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించి ఆరోపణలు, టిడ్కో ఇళ్ల పంపిణీ, జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి, విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ ఆరోపణలు ఉన్నాయి. వీటిన్నింటిపై విచారణ జరుగుతోంది.ఇదిలా ఉండగా కొడాలి నాని ఇటీవల హైదరాబాద్ లోని సంధ్య కన్వెన్షన్ లో ఓ వివాహ వేడుకకు హాజరైనట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే నానికి ఇటీవల హార్ట్ ఆపరేషన్ జరిగింది. దీంతో ఆయన హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు.నాని ఆరోగ్యం ఇంకా సెట్ కాలేదని మెరుగైన చికిత్స కోసం ఆయన అమెరికా వెళ్లనున్నట్లు వార్తలు కూడా వచ్చాయి. ఈ క్రమంలోనే కృష్ణ జిల్లా ఎస్పీ నానిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. నాని అమెరికా వెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ నోటీసులు జారీ అయినట్లు ప్రచారం జరిగింది. మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కొడాలి నానిపై లుకౌట్ నోటీసు జారీ అయ్యింది. ఏపీలో కొడాలి నానిపై ఇప్పటికే అనేక కేసులు నమోదు కావడంతో.. దేశం విడిచి పారిపోతారనే ఊహాగానాలతో ఈ లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. అయితే లుకౌట్ నోటీసులు జారీ చేసిన రోజే మాజీ మంత్రి కొడాలి నాని ట్విస్ట్ ఇచ్చారు.. ఆయన హైదరాబాద్‌లో ఓ శుభకార్యానికి హాజరై అందరికి షాకిచ్చారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఒక వేడుకలో కనిపించారు. ఒక వైపు ఏపీ పోలీసులు విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేశామని హడావిడి చేస్తుంటే.. కొడాలి నాని మాత్రం హైదరాబాద్‌లో ప్రత్యక్షం కావడం చర్చనీయాంశమైంది. ముంబైలో సర్జరీ తర్వాత కొడాలి నాని బయటకు వచ్చారు. ఈ సర్జరీ తర్వాత ఆయన చాలా సన్నగా అయ్యారు.వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి.



కేంద్ర హోంశాఖలోని ఇమిగ్రేషన్ విభాగం ఆయనపై ఊఅ (లుకౌట్ సర్క్యులర్) జారీ చేసింది. ఆయన వైద్యం కోసం విదేశాలకు వెళ్లే అవకాశం ఉండటంతో కృష్ణా జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. కొడాలి నాని అక్రమాలపై విచారణ జరుగుతుండటంతో ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. గుండె సమస్యతో బాధపడుతూ ముంబైలో సర్జరీ చేయించుకోగా.. ఆయన మెరుగైన వైద్యం కోసం అమెరికాకు వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ముందు జాగ్రత్తగా ఊఅ జారీ చేశారు.. అలాగే ఆయన పాస్‌పోర్ట్ వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.నానిపై ఇప్పటికే కేసులు నమోదైన సంగతి తెలిసిందే. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. టిడ్కో ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని.. జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది.అలాగే 2022లో నిబంధనలకు విరుద్ధంగా గుడివాడలో క్యాసినో నిర్వహించారని ఆరోపణలు ఉన్నాయి. గుడివాడ ఆటోనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం గోదాము ఖాళీ చేయించారని ఆయనతో పాటు అప్పటి జేసీ మాధవీలత, ఇతరులపై బాధితుడు ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై గుడివాడ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భీమేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాలకు చెందిన సుమారు 9 ఎకరాల భూమిని కాజేయడానికి ప్రయత్నించారని ఫిర్యాదులు వచ్చాయి. దీనికి సంబంధించిన ఫైలు కనిపించకుండా పోయిందనే ఆరోపణలు వచ్చాయి.. అప్పట్లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదట. ఈ క్రమంలో కొడాలి నానిపై లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు.కొడాలి నాని ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. అయితే గుండెం సంబంధిత సమస్యలు ఉన్నాయని.. మెరుగైన వైద్యం కోసం ముంబైకు ప్రత్యేక విమానంలో తరలించారు. అక్కడ ఏషియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండా కీలకమైన కార్డియాక్ సర్జరీలను చేశారు. కొడాలి నాని ముంబైలోనే కొద్దిరోజులు ఆస్పత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు.. ఆయన కోలుకున్న తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు.

# ఫీజు రీ ఎంబర్స్ మెంట్‌పై సర్వే

విజయవాడ, మే 28,ఏపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులపై సర్వే చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్యార్థులు తమ ఫీజు చెల్లింపు రసీదులు సమర్పించాల్సి ఉంటుంది. గతంలో ఫీజు చెల్లిస్తే ఆ డబ్బులు విద్యార్థి లేదా తల్లి జాయింట్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపుపై సర్వే ప్రారంభించింది. కాలేజీల్లో ఫీజు బకాయిలు చెల్లించిన వారు, చెల్లించని వారు తప్పనిసరిగా గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ థంబ్ వేయాల్సి ఉంటుంది. ఫీజు చెల్లిస్తే ఆ రసీదులను సచివాలయాల్లో సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.2023-24 విద్యాసంవత్సరంలో ఒక టర్మ్ ఫీజు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలిన టర్మ్స్ ఫీజులు విడుదల చేయాల్సి ఉంది. ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తుంది. 2023-24 విద్యాసంవత్సరం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది.విద్యార్థుల బకాయిల సమస్యను పరిష్కరించేందుకు....గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తుంది. 2023-24 విద్యా సంవత్సరానికి కాలేజీలకు ఫీజు చెల్లించిన వారికి నగదు తిరిగి అందించేందుకు సర్వే చేపట్టింది.గతంలో విద్యార్థులు కాలేజీలకు ఫీజు చెల్లించినప్పటికీ తమకు ఎటువంటి రీయింబర్స్మెంట్ రాలేదని వాపోతున్నారు. దీంతో గతంలో ఫీజు చెల్లించిన వారికి తిరిగి పేమెంట్ నేరుగా విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఫీజు చెల్లించకపోతే....ఆ బకాయిలను కాలేజీ ఖాతాల్లో, ఫీజు చెల్లిస్తే ఆ నగదును విద్యార్థుల లేదా వారి తల్లి ఖాతాల్లో జమ చేయనున్నారు.ఇందుకోసం జ్ఞానభూమి యాప్‌లో ఓ ప్రత్యేక ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీంతో పాటు సచివాలయాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థులు లేదా వారి తల్లులు గ్రామ, వార్డు సచివాలయాన్ని సందర్శించి ఫీజు చెల్లింపు రసీదులు ఉంటే సమర్పించి బయోమెట్రిక్ వేయాలి.విద్యార్థి కాలేజీకి చెల్లింపు ఫీజు వివరాలు, రసీదులు, చెల్లింపు తేదీ... సచివాలయ ఉద్యోగులకు సమర్పించారు. వారు తమ లాగిన్ లో వివరాలు నమోదు చేస్తారు. ఈ వివరాలు సమర్పించిన తర్వాత విద్యార్థి లేదా వారి తల్లి బయోమెట్రిక్ వేసి ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఫీజు రసీదులు లేకపోతే కాలేజీలను సంప్రదించి నకిలీ కాపీలు పొందవచ్చు.రీయింబర్స్మెంట్ సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం బకాయిలను సకాలంలో విడుదల చేయనుంది. ఫీజు కట్టేస్తే నగదు విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేస్తారు. ఫీజు చెల్లించకపోతే ఆ బకాయిలు కాలేజీ ఖాతాలో జమ చేస్తారు.

# స్పోర్ట్స్ కోటా లో దొంగాట

నెల్లూరు, మే 27, (న్యూస్ పల్స్) క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లను సొమ్ము చేసుకునేందుకు కొందరు నేతలు, కొన్ని క్రీడా సంఘాలు ప్రయత్నిస్తున్నాయని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ఆరోపించింది. క్రీడల్లో నకిలీలను తొలగించి.. అసలైన క్రీడాకారులకు న్యాయం చేయాలని, అర్హులకే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు దక్కాలని డిమాండ్ చేస్తున్నారు.ఏపీ మెగా డిఎస్సీ 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో శాప్ నిబంధనల తీరుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో డీఎస్సీ క్రీడా కోటా సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై వెంటనే దర్యాప్తు జరగాలని ఏపీవోఏ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం డిమాండ్ చేశారు.మెగా డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో భాగంగా చేపట్టిన సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ఉన్న ప్రాధాన్యతను ఎత్తివేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అవినీతి అక్రమాలకు దారి తీస్తుందని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు న్యాయం జరగాలంటే సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీవోఏ సర్వసభ్య సమావేశం విజయవాడలో జరిగింది.క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి పతకాలు సాధించిన క్రీడాకారులకు క్రీడా సంఘాలు సర్టిఫికెట్‌లను మంజూరు చేస్తాయని, క్రీడల్లో ప్రవేశించిన కొందరు దొంగలు అసలైన క్రీడాకారులకు కాకుండా క్రీడల్లో ఎలాంటి ప్రాతినిధ్యం లేని వ్యక్తులకు సర్టిఫికెట్‌లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు.క్రీడల్లో అక్రమాలతో సంవత్సరాల తరబడి కఠోర శిక్షణ తీసుకుని, నిరంతర శ్రమతో సర్టిఫికెట్ సాధించిన అసలైన క్రీడాకారులకు అన్యాయం జరుగుతందన్నారు. ఉద్యోగాల భర్తీ సమయంలో క్రీడాకారులు ధరఖాస్తునకు జతపర్చిన క్రీడా సర్టిఫికెట్ అసలైనదా..?, నకిలీదా..? అనే విషయాన్ని క్రీడా సంఘాలు ధృవీకరించాల్సి ఉండగా అవేమి లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడంపై సందేహాలు వ్యక్తం చేశారుడీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీల్లో క్రీడా సంఘాలకు ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో అక్రమాలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఉన్న రోజుల్లోనే జూడో పేరుతో నకిలీ సర్టిఫికెట్‌లతో సచివాలయాల్లో, పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాలు పొందారని, దానిపై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.జూడోలో నకిలీ సర్టిఫికెట్‌లతో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను సేకరించి, పూర్తి ఆధారాలతో 2024 సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని, దీనిపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, శాప్‌లో ఉన్న కొందరు అధికారులు నకిలీ సర్టిఫికెట్లకు సూత్రధారులని ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు అన్యాయం చేస్తూ.., నకిలీలకు, క్రీడా కేటుగాళ్లకు శాప్ కొమ్ము కాస్తున్నారని, జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై తిరుపతిలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సర్టిఫికెట్‌ల వాస్తవికతను రుజువు చేసే ఫాం?2 లను గుర్తింపు లేని సంఘాలకు క్రీడా సంఘాలకు శాప్ పంచి పెడుతుందని ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ టాప్?9 ప్రయారిటీ జాబితాను రాష్ట్రంలోనూ అమలు చేయాలని, క్రీడల్లో అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్ క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆ తరువాత మిగిలిన క్రీడాంశాలకు, ఆ తరువాత కేటగిరి?బి క్రీడాంశాలకు అవకావం ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్రీడల్లో రాజకీయ జోక్యం తగదని, అన్ని క్రీడా సంఘాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో అసలైన క్రీడాకారులకు న్యాయం చేసి, నకిలీ క్రీడాకారులు, క్రీడా సంఘాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పురుషోత్తం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాక్సింగ్, జూడో, ఫుట్‌బాల్, రెజ్లింగ్, స్క్వాష్, సైక్లింగ్, హ్యాండ్‌బాల్, తైక్వాండో, ఫెన్సింగ్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో వజ్రాల వేట,

## రైతుకు దొరికిన రూ.30లక్షల వజ్రం

కర్నూలు, మే 27,తొలకరి వర్షాలు కురవగానే కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల వేట మొదలవుతుంది. ఈ ఏడాది వానలు ముందే పలకరించడంతో కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకులాట మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి రూ.30లక్షల విలువైన వజ్రం దొరికినట్టు విస్తృతంగా ప్రచారం జరిగింది.తొలకరి వర్షాలు కురుస్తుండటంతో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో వజ్రాల వేట ప్రారంభమైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వచ్చి పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. చిన్న వజ్రం దొరికినా తమ జీవితాలు మారిపోతాయనే ఆశతో పొలాలను జల్లెడ పడుతున్నారు. తుగ్గిలితో పాటు పరిసర ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకుతున్న వారితో సందడిగా మారింది.తొలకరి ప్రారంభం కావడంతో కర్నూలు జిల్లా పొలాల్లో వజ్రాల వెదుకులాట మొదలైంది. ఈ క్రమంలో వజ్రాలను వెదుకుతున్న వారిలో ఒకరికి అదృష్టం వరించినట్టు ప్రచారం జరిగింది. కర్నూలు జిల్లా మద్దికెర మండలంలోని పెరవలి కొల్లాపూర్ లక్ష్మీదేవి ఆలయం ప్రాంతంలో ఆదివారం ఒకరికి ఖరీదైన వజ్రం లభించినట్టు తెలుస్తోంద రంగు రాళ్లను వెదుకుతున్న క్రమంలో రూ.30 లక్షల విలువ చేసే వజ్రం దొరికినట్లు సమాచారం అందడంతో గ్రామానికి చెందిన ఒక వ్యాపారి పొలం వద్దకే వెళ్లి వజ్రాన్ని కొనుగోలు చేశారు. అప్పటికే ఆ సమాచారం ఊరంతా తెలిసిపోయింది. వజ్రం కొనుగోలు గురించి పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు చేస్తున్నారు.పెరవలికి చెందిన ఓ రైతుకు ఆదివారం వజ్రం లభిం చగా రూ. లక్షన్నర రుపాయలు చెల్లించి ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. ఏటా వర్షాలు మొదలైన సమయంలో పొలాల్లో వజ్రాల అన్వేషణకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలి వస్తారు. అదృష్టం కలిసొస్తే క్షణాల్లో లక్షలు సంపాదించ వచ్చని ఎక్కడెక్కడి నుంచో కర్నూలుకు వస్తుంటారు.ఈ క్రమంలో జొన్నగిరి గ్రామంలో పొలం పనులు చేస్తున్న ఓ వ్యవసాయ కూలికి వజ్రం లభించింది. దానిని స్థానిక వ్యాపారి రూ. 1.50 లక్షలకు కొనుగోలు చేశాడు. జిల్లాలోని జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, రాంపురం గ్రామాల్లో స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి జనం వచ్చి వర్షాకాలం ఎర్ర నేలల్లో వజ్రాన్వేషణ చేస్తుంటారు.ర్నూలు జిల్లాలోని తుగ్గలి, మద్దికెర, జొన్నగిరి, పగిడిరాయి, పెరవలి, మహానంది, మహాదేవపురం ప్రాంతాలకు ఏటా వజ్రాల వేట కోసం జనం తరలి వెళుతుంటారు. తొలకరి వర్షాలకు మట్టి కరిగినప్పుడు వజ్రాలు, విలువైన రంగురాళ్లు బయటపడటం ఎన్నో ఏళ్లుగా జరుగుతోంది. 2021లో ఒక రైతుకు రూ.1.2 కోట్ల విలువైన 30 క్యారట్ల వజ్రం దొరికిందని ప్రచారం జరిగింది. ఖరీదైన రాళ్లను కొనుగోలు చేసే వ్యాపారులు కూడా స్థానికంగా ఉన్నారు.

# సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు

రాజమండ్రి, మే 27, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు కనిపిస్తున్నాయి. కామెడీతో పాటు కథ.. సాగతీత.. డైరెక్షన్ ఇలా ఒకటేమిటి.. ఏపీ రాజకీయాల్లో కావాల్సినంత సినిమా కనిపిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. ఎవరైనా సమ్మెకు ఎప్పుడైనా దిగే అవకాశముంది. అయితే అది తమ నేతకు సంబంధించిన సినిమా విడుదలయినప్పుడే ఈ థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకోవడం ఏంటన్న ప్రశ్న మాత్రం ఎవరికీ అర్థం కాకుండా ఉంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ వచ్చే నెల 12వ తేదీ విడుదలవుతున్న సందర్భంగా జూన్ ఒకటోతేదీ నుంచి సమ్మెకు దిగాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. నిజానికి థియేటర్లకు నష్టం వస్తున్నది జనాల రాక. జనాలు ఎందుకు వస్తున్నారన్న విషయం మాత్రంపై ఎగ్జిబిటర్లు ఇంత వరకూ దృష్టి పెట్టలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. సినిమాకు వెళితే టిక్కెట్ ధర వందల రూపాయలు ఉండగా, అంతకు మించి చిరుతిండ్ల ధరలు ఉండటం కూడా ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేసిందనే చెప్పాలి. ఎటూ మూడు నెలల్లో ఓటీటీలోకి వస్తుందని భావించి అంత డబ్బును భరించలేక సినిమాను చూసేందుకు థియేటర్లకు కూడా రాలేకపోతున్నారు. పాప్ కార్న్ నాలుగు వందల రూపాయలా? సమోసా రెండు నూట నలభై రూపాయలా? ఈ రేట్లు బయట చూసుకుంటే ఇంత అబ్ నార్మల్ గా ఉన్నప్పటికీ ప్రభుత్వం కానీ, థియేటర్ల యాజమాన్యం కానీ పట్టించుకోవడం లేదు. మరొక వైపు ఇప్పుడు థియేటర్ల ఎగ్జిబిటర్ల నిర్ణయంతో ఇటు జనసేన అటు వైసీపీల మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఎగ్జిబిటర్లు తమకున్న సమస్యలను చెప్పుకునే వీలుంది. అలాగే వాటిని పరిష్కరించాల్సింది డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు. అందుకే వారు తమ ప్లాట్ ఫారంలో చర్చించి నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. కేవలం థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకుంటే పవన్ కల్యాణ్ సినిమాను దెబ్బ కొట్టినంత మాత్రాన నష్టపోయేది థియేటర్ల యజమానులే. ఆ విషయం వారికి కూడా తెలుసు. కానీ ఇది అటు ఇటు తిరిగి రాజకీయ రంగు పులుముకుంది

# విశాఖలో హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు

విశాఖపట్టణం, మే 27, విశాఖపట్నం వెళ్లాలనుకుంటున్నారా.. విశాఖ అందాలను ఒక్కరోజులో చుట్టిరావాలనుకుంటున్నారా.. అలాంటి వారికి గుడ్ న్యూస్. విశాఖకు వెళ్లే సందర్శకులతో పాటుగా, స్థానికులకు కూడా ఉపయోగకరంగా, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేలా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కీలక ఆలోచన చేస్తోంది. విశాఖలో హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులను నడిపే ఆలోచన చేస్తోంది. ఈ మేరకు రెండు డబుల్ డెక్కర్ బస్సులో కొనుగోలు కోసం జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.విశాఖపట్నం వాసులకు, అలాగే విశాఖను సందర్శించే టూరిస్టులకు డబుల్ ధమాకా.. త్వరలోనే డబుల్ డెక్కర్ బస్సులు విశాఖ వీధుల్లో చక్కర్లు కొట్టనున్నాయి. విశాఖపట్నంలో కనెక్టివిటీని మెరుగుపరచడానికి, అలాగే పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు గానూ గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్.. హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సులను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తోంది. పర్యాటకులతో పాటుగా స్థానికులకు కూడా సౌకర్యవంతమైన రవాణాను అందించేందుకు జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ఆలోచన చేస్తోంది. అందులో భాగంగా విద్యుత్తుతో నడిచే రెండు డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలు చేయాలని భావిస్తోంది. ఇందులో ఒకటి ఎయిర్ కండిషన్డ్ కాగా.. మరొకటి నాన్ ఏసీ డబుల్ డెక్కర్ బస్సు. ఈ మేరకు రెండు డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలు చేసేందుకు జీవీఎస్‌సీసీఎల్ ప్రతిపాదనలను కోరుతోందిఈ రెండు డబుల్ డెక్కర్ బస్సులను విశాఖపట్నంలోని అన్ని ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల మీదుగా నడపనున్నారు. పర్యాటక శాఖ భాగస్వామ్యంతో కలిసి ఈ ప్రాజెక్టు చేపట్టాలని జీవీఎంసీ ఆలోచిస్తోంది. విశాఖలోని ముఖ్యమైన ప్రదేశాలను చుట్టేసేలా ఈ బస్సులను తీసుకువస్తే పర్యాటకులకు మరింత అనుకూలంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఒక్కరోజులోనే విశాఖలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను చుట్టేయాలనుకునేవారికి ఈ హోహో డబుల్ డెక్కర్ బస్సులు అనుకూలంగా ఉంటాయి. తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతమైన ప్రయాణంతో విశాఖ అందాలను ఆస్వాదించవచ్చు. అలాగే అటు స్థానికులకు కూడా ఉపయోగపడతాయి.హాప్ ఆన్ హాప్ ఆఫ్ విధానం వలన ప్రయాణికులు ఒకచోట బస్సు ఎక్కి, తమకు ఇష్టమైన ప్రదేశంలో దిగొచ్చు. అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించిన తర్వాత.. ఆ వెనుక వచ్చే బస్సులో తిరిగి ప్రయాణించే వీలుంటుంది. దీంతో తమకు ఇష్టమైన చోట దిగి.. మళ్లీ వెనుక వచ్చే బస్సులో ఖర్చు లేకుండా ప్రయాణించే వీలును ఈ హాప్ ఆన్ హాప్ ఆఫ్ విధానం కల్పి?స్తుంది. ఇక ఈ బస్సులు విద్యుత్ ఆధారంగా నడుస్తాయి. దీంతో పర్యావరణ కాలుష్యం ఉండదని అధికారులు చెప్తున్నారు. డబుల్ డెక్కర్ బస్సులు కావటంతో బస్సులో ప్రయాణిస్తూ అద్దాల మధ్య నుంచి విశాఖ అందాలను వీక్షించే అవకాశం కలుగుతుంది. ఈ బస్సులు అందుబాటులోకి వస్తే విశాఖలో ప్రైవేట్ వాహనాల వినియోగం తగ్గించేందుకు ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు,విశాఖపట్నానికి మనదేశంలోని ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా సందర్శకులు వస్తుంటారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండేలా ఈ బస్సులను తేవాలని జీవీఎంసీ అధికారులు భావిస్తున్నారు.

# కడప మహానాడులో అతిధులను పలకరించనున్న గోదావరి ఆవకాయ ఘాటు

కడప,కడప టీడీపీ మహానాడు లో గోదావరి ఆవకాయ అతిధులను పలకరించాయి. ఇందుకోసం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ట్రక్కుల్లో కడపకు వేలాది పచ్చడి మామిడికాయలు తరలివెళ్లాయి. కొత్త అవకాయను సిద్ధం చేయటానికి మామిడి ముక్కలు కొట్టే వారిని, పచ్చడి పెట్టే వారిని సైతం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి దెందులూరు నుంచి కడపకు దెందులూరు ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. మహానాడు శిబిరం వద్ద ప్రారంభమైన కొత్త అవకాయ వంటకం ఏర్పాట్లను చింతమనేని స్వయంగా పర్యవేక్షించారు. కొత్త ఆవకాయ వంటకంలో చింతమనేని తో పాటు తాము సైతం అంటూ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి శ్రీ రాధాకృష్ణ చేయి కలిపారు. తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలకు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వంటకాల తయారీ, నాణ్యత, వడ్డింపు అంశాలను పర్యవేక్షించే భోజనాల నిర్వహణ కమిటీలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు పార్టీ అధిష్ఠానం బాధ్యతలు అప్పగించింది.

# ఫీజు రీ ఎంబర్స్ మెంట్ పై సర్వే

విజయవాడ, మే 28,ఏపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులపై సర్వే చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్యార్థులు తమ ఫీజు చెల్లింపు రసీదులు సమర్పించాల్సి ఉంటుంది. గతంలో ఫీజు చెల్లిస్తే ఆ డబ్బులు విద్యార్థి లేదా తల్లి జాయింట్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపుపై సర్వే ప్రారంభించింది. కాలేజీల్లో ఫీజు బకాయిలు చెల్లించిన వారు, చెల్లించని వారు తప్పనిసరిగా గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ థంబ్ వేయాల్సి ఉంటుంది. ఫీజు చెల్లిస్తే ఆ రసీదులను సచివాలయాల్లో సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. 2023-24 విద్యాసంవత్సరంలో ఒక టర్మ్ ఫీజు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలిన టర్మ్ ఫీజులు విడుదల చేయాల్సి ఉంది. ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తుంది. 2023-24 విద్యాసంవత్సరం విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది.విద్యార్థుల బకాయిల సమస్యను పరిష్కరించేందుకు....గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తుంది. 2023-24 విద్యా సంవత్సరానికి కాలేజీలకు ఫీజు చెల్లించిన వారికి నగదు తిరిగి అందించేందుకు సర్వే చేపట్టింది.గతంలో విద్యార్థులు కాలేజీలకు ఫీజు చెల్లించినప్పటికీ తమకు ఎటువంటి రీయింబర్స్మెంట్ రాలేదని వాపోతున్నారు. దీంతో గతంలో ఫీజు చెల్లించిన వారికి తిరిగి పేమెంట్ నేరుగా విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఫీజు చెల్లించకపోతే....ఆ బకాయిలను కాలేజీ ఖాతాల్లో, ఫీజు చెల్లిస్తే ఆ నగదును విద్యార్థుల లేదా వారి తల్లి ఖాతాల్లో జమ చేయనున్నారు.ఇందుకోసం జ్ఞానభూమి యాప్‌లో ఓ ప్రత్యేక ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీంతో పాటు సచివాలయాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థులు లేదా వారి తల్లులు గ్రామ, వార్డు సచివాలయాన్ని సందర్శించి ఫీజు చెల్లింపు రసీదులు ఉంటే సమర్పించి బయోమెట్రిక్ వేయాలి.విద్యార్థి కాలేజీకి చెల్లింపు ఫీజు వివరాలు, రసీదులు, చెల్లింపు తేదీ... సచివాలయ ఉద్యోగులకు సమర్పించారు. వారు తమ లాగిన్ లో వివరాలు నమోదు చేస్తారు. ఈ వివరాలు సమర్పించిన తర్వాత విద్యార్థి లేదా వారి తల్లి బయోమెట్రిక్ వేసి ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఫీజు రసీదులు లేకపోతే కాలేజీలను సంప్రదించి నకిలీ కాపీలు పొందవచ్చు.రీయింబర్స్మెంట్ సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం బకాయిలను సకాలంలో విడుదల చేయనుంది. ఫీజు కట్టేస్తే నగదు విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేస్తారు. ఫీజు చెల్లించకపోతే ఆ బకాయిలు కాలేజీ ఖాతాలో జమ చేస్తారు.

# కర్నూలు జిల్లాలో వజ్రాల వేట,

## రైతుకు దొరికిన రూ.30లక్షల వజ్రం

కర్నూలు, మే 27,తొలకరి వర్షాలు కురవగానే కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల వేట మొదలవుతుంది. ఈ ఏడాది వానలు ముందే పలకరించడంతో కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకులాట మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి రూ. 30లక్షల విలువైన వజ్రం దొరికినట్టు విస్తృతంగా ప్రచారం జరిగింది.తొలకరి వర్షాలు కురుస్తుండటంతో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో వజ్రాల వేట ప్రారంభమైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వచ్చి పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. చిన్న వజ్రం దొరికినా తమ జీవితాలు మారిపోతాయనే ఆశతో పొలాలను జల్లెడ పడుతున్నారు. తుగ్గలితో పాటు పరిసర ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకుతున్న వారితో సందడిగా మారింది.తొలకరి ప్రారంభం కావడంతో కర్నూలు జిల్లా పొలాల్లో వజ్రాల వెదుకులాట మొదలైంది. ఈ క్రమంలో వజ్రాలను వెదుకుతున్న వారిలో ఒకరికి అదృష్టం వరించినట్టు ప్రచారం జరిగింది. కర్నూలు జిల్లా మద్దికెర మండలంలోని పెరవలి కొల్లాపూర్ లక్ష్మీదేవి ఆలయం ప్రాంతంలో ఆదివారం ఒకరికి ఖరీదైన వజ్రం లభించినట్టు తెలుస్తోంద రంగు రాళ్లను వెదుకుతున్న క్రమంలో రూ. 30 లక్షల విలువ చేసే వజ్రం దొరికినట్లు సమాచారం అందడంతో గ్రామానికి చెందిన ఒక వ్యాపారి పొలం వద్దకే వెళ్లి వజ్రాన్ని కొనుగోలు చేశారు. అప్పటికే ఆ సమాచారం ఊరంతా తెలిసిపోయింది. వజ్రం కొనుగోలు గురించి పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు చేస్తున్నారు. పెరవలికి చెందిన ఓ రైతుకు ఆదివారం వజ్రం లభిం చగా రూ. లక్షన్నర రుపాయలు చెల్లించి ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. ఏటా వర్షాలు మొదలైన సమయంలో పొలాల్లో వజ్రాల అన్వేషణకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలి వస్తారు.

# స్వచ్ఛంద-స్వర్ణాంధ్రను పెద్దఎత్తున చేపట్టండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 27-గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం, ఐహెచ్హెచ్ఎల్, సోక్ పిట్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, చెత్త సంపద తయారీ కేంద్రాలు తదితర అంశాలపై డిఆర్ఈఓ, డిఈఈ, ఎఈ, డిప్యూటీ ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు, ఎంఆర్సిలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఇంచార్జి డిపిఓ శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిపిఆర్సి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్రకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ప్రతి నెల నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు సేకరించి ప్రతి సచివాలయం, మండల కార్యాలయాలలో గోడకు థీమ్ ల ప్రకారం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఈఓఆర్డీలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జూన్ నెలలో నీరు-మీరు అనే కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ శాఖ ఆధ్వర్యంలో పల్లె పుష్కరిణి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు స్థానికంగా ఉన్న ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు చెరువుగట్లను బలోపేతం చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్రాకు సంబంధించి జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. అదేవిధంగా ఉద్యో గులందరూ తప్ప నిసరిగా యోగాంధ్ర యాప్ లో రిజిస్టర్ కావాలని కలెక్టర్ ఈ ఓఆర్డిలను ఆదేశించా రు.అనంతరం పిఆర్ వన్ యాప్ ను ఓపెన్ చేసి అందులో ఈ ఓఆర్డిలు అంశాలపై కలెక్టర్ పరిశీలిం చారు.

# ఎన్టీఆర్ ఓ రాజకీయ సంచలనం



విజయవాడ,మే27(ఆర్ఎన్ఎ): భారత రాజకీయాల్లో చిరస్మరణీయమైన పాత్ర పోషించిన దురంధురడు దివంగత నందమూరి తరాకరామావు. ఉమ్మడి ఎపిలో రాజీయ పార్టీ పెట్టి అద్భుతమైన పాలనతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అజరామరుడు ఎన్టీఆర్. ఆయన ఓ వ్యక్తి కాదు శక్తి.. ఆయన ఓ సాహస శక్తి. ఆయనొక సంచలనం, తెలుగువాడి విశ్వరూపం. ఆయన ఆత్మగౌరవ నినాదం తెలుగుజాతి గుండెల్లో నేటికీ మారుమోగుతూనే ఉంది. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పుట్టామన్నది ముఖ్యం కాదు. ఆ ప్రాంతానికి, ఆ జాతికి ఏం చేశాం, వారిలో ఎంత స్ఫూర్తిని నింపామన్నది ముఖ్యం. అలాంటి కారణ జన్ముడు, యుగపురుషుడు ఎన్టీఆర్. జీవితాంతం అలానే నడిచి, నడిపించి రాజకీయాలను కొత్త మలుపు తిప్పిన అపర మేధావి. ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది జనహితమే... అదో సంచలనం. ఐదు దశాబ్దాలు సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో తెలుగువారి ఆశలను, ఆశయాలను బాగా ప్రభావితం చేశారు. రాజకీయ, సినీరంగంపైనే కాదు.. యావత్ తెలుగు నేలపై ఎన్టీఆర్ పేరు చెరగని సంతకం అని చెప్పక తప్పదు. ఆయన రాజకీయంగా వేసిన ప్రతి అడుగూ ఓ సంచనలమే. పేదలకు పట్టెడన్నం పెట్టాలని తీసుకున్న నిర్ణయమే కిలో రెండు రూపాయల బియ్యం. అయితే ఎంతగా ఆయన పేదల కోసం పనిచేశారో..అంతగా సొంత మనుషుల చేతిలో దగాపడ్డారు. అల్లుడు చంద్రబాబే ఆయనకు వెన్నుపోటు పొడిచారు. అధికారాన్ని లాగేసుకున్నారు. అందుకు ఆయన తనయులను పావులుగా వాడుకున్నారు. దానికి అధికార మార్పిడి అన్న ముసుగేశారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం చేసే నాటికి

## భారత రాజకీయాల్లో చెరగని ముద్ర
## ఎన్టీఆర్ చరిత్ర భవిష్యత్ తరాలకు ఆదర్శం

రాష్ట్రంలో రాజకీయ శూన్యత, అస్థిరత్వం నెలకొని ఉన్నాయి. తెలుగు జాతికి, భాషకు గుర్తింపు లేకుండా పోయింది. ఆనాటి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఏడాదికి నలుగురు ముఖ్యమంత్రులను మారుస్తూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని హస్తినాపురంలో అణాపైసలకు అమ్మకానికి పెట్టారు. ఆ నేపథ్యంలో 1982 మార్చి 29న న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పార్టీని ప్రకటించారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. 9 నెలల పాటు అవిశ్రాంతంగా పల్లెలు, పట్టణాలు, నగరాలు కలియ తిరిగారు. జనం మైళ్లకు మైళ్లు నడుచుకుంటూ ఆ యుగపురుషుడిని ఒక్కసారి చూడాలని, ఆయన ప్రసంగం వినాలని అధిక సంఖ్యలో హాజరయ్యేవారు. సామాజిక న్యాయాన్ని, సంక్షేమ రాజ్యాన్ని ఉద్బోధించి ఉగ్రూతలూగిస్తూ వారిలో ఆవేశం రగిల్చారు. నేడు దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నిటికీ ఎన్టీఆరే ఆద్యుడు. 'తెలుగుదేశం పిలుస్తోంది.. రా! కదలి రా!' అంటూ నినదించారు. చైతన్యరథమే వేదికగా జన సముద్రాలను తన ప్రసంగాలతో ఉప్పొంగిస్తూ ఊరడించేవారు. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' అని పిలుస్తూ ప్రజలను ఉత్సాహపరిచేవారు. తాను అధికారంలోకి రాగానే సంక్షేమ రాజ్యం స్థాపిస్తానని వాగ్దానం చేసి మాట నిలుపుకున్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లంటూ' నినదించారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఉద్దండులు, మరోవైపు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని అతి సామాన్య యువత ఎన్టీఆర్ తరపున ఎన్నికల రణరంగంలో నిలిచారు. ఆయన చేసిన ఈ సాహసం రాజకీయ రంగాన్ని ఒక కుదుపు కుదిపింది. 125 మంది పట్టభద్రులు, 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 20 మంది డాక్టర్లు, 8 మంది ఇంజనీర్లు, 47 మంది లాయర్లను తన అభ్యర్థులుగా రంగంలోకి దించారు. అభ్యర్థుల సగటు వయసు కూడా 47 సంవత్సరాల లోపే. తన సైన్యంలో యువరక్తానికి, విద్యావంతులకు, మహిళలకు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేశారు. 294 స్థానాలున్న అసెంబ్లీలో 202 స్థానాల్లో తెలుగుదేశం విజయఢంకా మోగించింది. కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి, అధికారం చేపట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకెక్కారు. ఆనాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా ఎన్టీఆర్‌ను గద్దెదించింది. దీంతో యావత్ దేశం స్పందించింది. దేశవ్యాప్తంగా ప్రజల నిరసనల హోరులో ఢిల్లీ పీఠం దద్దరిల్లింది. ఎన్టీఆర్ నెలరోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రై అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. తరతరాలుగా గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తూ ప్రజలను పీడిస్తున్న మున్సబు, కరణాలు, పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడానికి మండల వ్యవస్థకు దేశంలోనే తొలిసారి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లను కల్పించారు. మహిళల కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుంది. రూ. 50కే హార్స్ పవర్ విద్యుత్, వృద్ధాప్య పెన్షన్, తెలుగుగంగ స్థాపన.. రూ. 2కే కిలో బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం లాంటి అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు ఆయన తీసుకున్నారు. జాతీయస్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఒకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. దానికి ఎన్టీఆర్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుటల్లో, జన హృదయాల్లో ఆయన చిరస్మరణీయుడుగా ఉంటారు.

# స్పోర్ట్స్ కోటా లో దొంగాట

నెల్లూరు, మే 27,క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లను సొమ్ము చేసుకునేందుకు కొందరు నేతలు, కొన్ని క్రీడా సంఘాలు ప్రయత్నిస్తున్నాయని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ఆరోపించింది. క్రీడల్లో నకిలీలను తొలగించి.. అసలైన క్రీడాకారులకు న్యాయం చేయాలని, అర్హులకే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు దక్కాలని డిమాండ్ చేస్తున్నారు.ఏపీ మెగా డిఎస్సీ 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో శాప్ నిబంధనల తీరుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో డీఎస్సీ క్రీడా కోటా సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై వెంటనే దర్యాప్తు జరగాలని ఏపీవోఏ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం డిమాండ్ చేశారు.మెగా డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో భాగంగా చేపట్టిన సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ఉన్న ప్రాధాన్యతను ఎత్తివేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అవినీతి అక్రమాలకు దారి తీస్తుందని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు న్యాయం జరగాలంటే సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీవోఏ సర్వసభ్య సమావేశం విజయవాడలో జరిగింది.క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి పతకాలు సాధించిన క్రీడాకారులకు క్రీడా సంఘాలు సర్టిఫికెట్‌లను మంజూరు చేస్తాయని, క్రీడల్లో ప్రవేశించిన కొందరు దొంగలు అసలైన క్రీడాకారులకు కాకుండా క్రీడల్లో ఎలాంటి ప్రాతినిధ్యం లేని వ్యక్తులకు సర్టిఫికెట్‌లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు.క్రీడల్లో అక్రమాలతో సంవత్సరాల తరబడి కఠోర శిక్షణ తీసుకుని, నిరంతర శ్రమతో సర్టిఫికెట్ సాధించిన అసలైన క్రీడాకారులకు అన్యాయం జరుగుతదన్నారు. ఉద్యోగాల భర్తీ సమయంలో క్రీడాకారులు ధరఖాస్తునకు జతపర్చిన క్రీడా సర్టిఫికెట్ అసలైనదా..?, నకిలీదా..? అనే విషయాన్ని క్రీడా సంఘాలు ధృవీకరించాల్సి ఉండగా అవేమి లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడంపై సందేహాలు వ్యక్తం చేశారుడీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీల్లో క్రీడా సంఘాలకు ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో అక్రమాలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఉన్న రోజుల్లోనే జూడో పేరుతో నకిలీ సర్టిఫికెట్‌లతో సచివాలయాల్లో, పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాలు పొందారని, దానిపై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.జూడోలో నకిలీ సర్టిఫికెట్‌లతో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను సేకరించి, పూర్తి ఆధారాలతో 2024 సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని, దీనిపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, శాప్‌లో ఉన్న కొందరు అధికారులు నకిలీ సర్టిఫికెట్లకు సూత్రధారులని ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు అన్యాయం చేస్తూ.., నకిలీలకు, క్రీడా కేటుగాళ్లకు శాప్ కొమ్ము కాస్తున్నారని, జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై తిరుపతిలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సర్టిఫికెట్‌ల వాస్తవికతను రుజువు చేసే ఫాం?2 లను గుర్తింపు లేని సంఘాలకు క్రీడా సంఘాలకు శాప్ పంచి పెడుతుందని ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ టాప్?9 ప్రయారిటీ జాబితాను రాష్ట్రంలోనూ అమలు చేయాలని, క్రీడల్లో అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్ క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆ తరువాత మిగిలిన క్రీడాంశాలకు, ఆ తరువాత కేటగిరి?బి క్రీడాంశాలకు అవకావం ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్రీడల్లో రాజకీయ జోక్యం తగదని, అన్ని క్రీడా సంఘాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో అసలైన క్రీడాకారులకు న్యాయం చేసి, నకిలీ క్రీడాకారులు, క్రీడా సంఘాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పురుషోత్తం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాక్సింగ్, జూడో, ఫుట్‌బాల్, రెజ్లింగ్, స్క్వాష్, సైక్లింగ్, హ్యాండ్‌బాల్, తైక్వాండో, ఫెన్సింగ్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీపీసీసీలో సామాజిక న్యాయం సాధ్యమా..

హైదరాబాద్, మే 27 ) తెలంగాణలో కుల గణన ఇటీవలే జరిగింది. ఇది దేశమంతటా అమలు చేయాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రతీ వేదికపైన "జిత్నీ ఆబాదీ, ఉత్నా హక్" (ఎంత జనాభా ఉంటే అంత హక్కు) కల్పించాలని ఆ పార్టీ అగ్రనేత , లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ ప్రవచిస్తున్న విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సర్కార్ తమ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కుల గణన విషయంలో రాకెట్ వేగంతో పని చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపంది. తెలంగాణ మోడల్ అనుసరించి దేశ వ్యాప్తంగా జన గణన సమయంలోనే కుల గణన జరపాలని డిమాండ్ చేసింది. ముందు ససేమిరా అన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన చేస్తామని చెప్పి ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని ముందుకు తెచ్చింది. అయితే ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరో సాహసోపేతమైన నిర్ణయానికి సిద్ధమవుతుందా లేదా అన్న చర్చ సాగుతోంది. టీపీసీసీ కమిటీల నియామకంలో కుల గణనకు అనుగుణంగా కమిటీల కూర్పు ఉంటుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలో ఉన్నారు. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్ చార్జ్ కేసీ వేణుగోపాల్ తో పీసీసీ కమిటీల కూర్పు, మంత్రి వర్గ విస్తరణపై చర్చలు జరుపుతున్నారు. అయితే ఇప్పుడు ఆ కమిటీలు రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు జనభా ప్రాతిపదికన ఉంటుందా , రాష్ట్రంలో కుల గణనకు అనుగుణంగా సామాజిక వర్గాల నేతలకు న్యాయం చేస్తారా లేదా అన్నదే ఇప్పుడు ముందున్న ప్రశ్నతెలంగాణ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు అనేది అప్పటి పరిస్థితులను బట్టి, ఆశావాహులను బట్టి, పార్టీలో అసంతృప్త నేతలను సంతృప్తి పరచాల్సి ఉంటుంది , ఈ కారణాలను బట్టి టీపీసీసీ స్వరూపం తరచూ మారుతూ ఉంటుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు - ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే అత్యంత కీలకమైన పదవి. ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రసిడెండ్ లేదా కార్యనిర్వాహక అధ్యక్షులు - పార్టీ అధ్యక్షుడికి పార్టీ కార్యక్రమాల్లో సహాయకారిగా ఉండేందుకు ఈ పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తున్నారు. ఇందులో పార్టీ సీనియారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని వర్కింగ్ ప్రసిడెంట్లను పార్టీ నియమిస్తుంది. వైస్ ప్రసిడెంట్స్ లేదా ఉపాధ్యక్షులు - టీపీసీసీలో వర్కింగ్ ప్రసిడంట్స్ తర్వాత కీలక పదవి ఇది. వీరు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అటు పీసీసీ చీఫ్ తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తారు. దాదాపు 10 నుండి 20 మంది వరకు పార్టీ ఉపాధ్యక్షులుగా ఉండే అవకాశం ఉంది. సందర్భానుసారంగా ఈ సంఖ్య మారే అవకాశం ఉంది.పార్టీ జనరల్ సెక్రటరీస్ లేదా ప్రధాన కార్యదర్శులు - పార్టీలో మరో కీలకమైన పదవి ప్రధాన కార్యదర్శి పదవి. వీరు పార్టీలోని అంతర్గత, సంస్థాగత వ్యవహాలను చూస్తారు. ప్రతీ జిల్లా నుంచి ఇద్దరు ప్రధాన కార్యదర్శుల ఉండే అవకాశం ఉంది. ఆ జిల్లాను సమన్వయం చేయడానికి . ఇక హైదరాబాద్, రంగా రెడ్డి నుండి ఎక్కు మంది ప్రధాన కార్యదర్శులు ఉండే అవకాశం ఉంది. దాదాపు 80 మంది ప్రధాన కార్యదర్శులుగా ఉండే అవకాశం ఉంది. పార్టీ సెక్రటరీస్ లేదా కార్యదర్శులు - పార్టీ ఇచ్చే కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో వీరు కీలకంగా పని చేస్తారు. క్షేత్ర స్థాయిలో అటు ప్రజలు, ఇటు పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేస్తారు. పార్టీ తీసుకునే నిర్ణయాలను వీరు అమలు చేస్తారు. దాదాపు 40 మందిని ఈ పదవుల్లో నియమించే అవకాశం ఉందిపార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్ లేదా పార్టీ అధికార ప్రతినిధులు - వీరు పార్టీ తీసుకున్న నిర్ణయాలను, పార్టీ కార్యక్రమాలను, ఆయా అంశాలపై పార్టీ తీసుకునే స్టాండ్ ను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. వీరు దాదాపు ఐదు నుండి పది మంది ఉండే అవకాశం ఉందిపార్టీ క్యాంపెయిన్ కమిటీ లేదా ప్రచార కమిటీ - ఈ కమిటీ పార్టీ కి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను రూపొందించడం, వాటిని అమలు చేయడం ప్రధాన విధి. ఇది ఎన్నికల అవసరాలను బట్టి ప్రచార కమిటీ సభ్యుల సంఖ్య మారుతూ ఉంటుంది. డిసిప్లినరీ యాక్షన్ కమిటీ లేదా క్రమ శిక్షణ కమిటీ - ఇది పార్టీ సభ్యులు, పార్టీ నియమాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే ఆ సభ్యులను విచారిస్తుంది. తప్పని తెలితే తీసుకోవాల్సిన క్రమ శిక్షణ చర్యలను పార్టీ అధ్యక్షునికి సిఫారసు చేస్తుంది.



# స్పోర్ట్స్ న్యూస్

# క్రికెట్‌లో అనూహ్య ఘటన.. 2 పరుగులకే ఆలౌట్..




సాధారణంగా క్రికెట్‌లో విచిత్రాలు జరుగుతుంటాయి. కొన్నిసార్లు ఎవరూ ఊహించని విధంగా కొన్ని జట్లు భారీ స్కోర్ సాధిస్తే.. మరోవైపు కొన్ని జట్లు అత్యల్ప స్కోర్‌కి పరిమితమవుతుంటాయి. అయితే ఇలాంటి మ్యాచ్‌ని మాత్రం మీరు గతంలో ఎక్కడ చూసి ఉండరు. 427 పరుగుల లక్ష్య చేధనలో ఓ జట్టు కేవలం 2 పరుగులు (మాత్రమే చేసి ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ మిడిలెసెక్స్ కౌంటీ లీగ్‌లో ఈ వింత చోటు చేసుకుంది.ఈ లీగ్‌లో మూడో టైర్ డివిజన్‌లో సోమవారం నార్త్ లండన్ సిసి 3తీట చీఎకి, రిచ్‌మండ్ సిసి 4బిష్ట చీఎ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నార్త్ లండన్ సీసీ నిర్ణీత 45 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 426 పరుగుల భారీ స్కోర్ సాధించింది. నార్త్ లండన్ బ్యాటింగ్‌లో డాన్ సిమ్మన్స్ (140) శతకం సాధించాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కి దిగిన రిచ్‌మండ్ సిసి ఆరంభం నుంచే వికెట్లు కోల్పోతూ వచ్చింది. పరుగులు చేయకుండానే బ్యాటర్లు ఒకరి తర్వాత మరొకరు పెవిలియన్ బాటపట్టారు. దీంతో రిచ్‌మండ్ 5.4 ఓవర్లలో 2 పరుగులకే ఆలౌటైంది.నార్త్ లండన్ బౌలింగ్‌లో మాథ్యూ రాన్సన్ 5 వికెట్ల పడగొట్టగా.. థామస్ పాటన్ 3 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థులకు చుక్కలు చూపించారు. రిచ్‌మండ్ బ్యాటర్లలో 9 మంది డకౌట్ అయ్యారు. చివరి బ్యాటర్ విక్రమ్ మంగళూరు బ్యాటింగ్‌కి రాలేదు. దీంతో రిచ్‌మండ్ 2 పరుగులకే ఆలౌట్ అయింది. అందులో ఒకటి వైడ్ కావడం గమనార్హం. దీంతో నార్త్ లండన్ 424 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కాగా, ఈ మ్యాచ్ ఫస్ట్ క్లాస్ క్రికెట్, లిస్ట్-ఎ క్రికెట్ కిందకు రానుందన ఈ చెత్త రికార్డును పరిగణలోకి తీసుకోలేదు.

## శుభ్‌మన్ గిల్ కాదు.. టీమిండియా కెప్టెన్‌గా అయ్యరే సరైనోడు!

శ్రేయస్ అయ్యర్.. గత 6 ఐపీఎల్ సీజన్లలో నాలుగు సార్లు కెప్టెన్సీ చేస్తే అందులో మూడు సార్లు మూడు వేర్వేరు జట్లను టాప్-2లో నిలబెట్టాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మూడు జట్లను క్వాలిఫయర్-1కు చేర్చిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన టీమ్ మ్యాచ్ గెలవాలనే కోరిక కన్నా చరిత్ర సృష్టించాలనే బాధ్యత తీసుకున్నాడు. 11 ఏళ్లుగా ప్లే ఆఫ్స్ అంటే తెలియని పంజాబ్ కింగ్స్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాడు.ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్).. ఇండియన్ ప్లేయర్లు ఫైన్ అయితేనే లీగ్‌లో అసలైన విజయం దక్కుతుందని అనుకున్నాడు. ప్రతీ జట్టులో ఒకరో ఇద్దరో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లు ఉంటారు. కానీ పంజాబ్ కింగ్స్.. ఆరుగురు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లతో ఆడుతూ టాప్ పోజిషన్‌కు వచ్చింది. ఇంతమంది యంగ్‌స్టార్స్‌ను స్టార్స్‌గా మార్చిన శ్రేయస్ అయ్యర్, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్‌కు హ్యాట్సాఫ్.దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌లో నిలకడగా పరుగులు చేస్తున్నా.. సూపర్ ఫామ్‌లో ఉన్నా.. శ్రేయస్ అయ్యర్‌కు భారత జట్టులో చోటు ఉండు. ఎన్ని మ్యాచ్‌లు గెలిచినా.. ఎంత కెప్టెన్సీ చేసినా.. భారత జట్టుకు సారథ్యం వహించే అన్నీ అర్హతలు ఉన్నా.. కెప్టెన్సీ కోసం కనీసం అతని పేరును కూడా సెలెక్టర్లు పరిశీలించరు. అతని ఆటకు ఎలివేషన్స్ ఇస్తూ డబ్బా కొట్టే పీఆర్‌లు లేకపోవచ్చు.. తన గురించి ఎవరూ పెద్దగా మాట్లాడకపోవచ్చు. కానీ అతను టీమ్‌ను నడిపించే విధానం.. సాధించిన విజయాలే గట్టిగా మాట్లాడుతాయి. మాట్లాడుతున్నాయి కూడా..!ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ 14 మ్యాచ్‌ల్లో 51.40 సగటుతో 514 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉండగా.. స్ట్రైక్‌రేట్ 171.91 కావడం విశేషం. కెప్టెన్‌గా 14 మ్యాచ్‌ల్లో 9 విజయాలు అందించిన అయ్యర్.. ఓ మ్యాచ్ రద్దుతో 19 పాయింట్స్‌తో పంజాబ్‌ను టేబుల్ టాపర్‌గా నిలబెట్టాడు. ఈ క్రమంలోనే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీని నెటిజన్లు కొనియాడుతున్నారు.గతంలో రోహిత్ శర్మ ఐపీఎల్ సక్సెస్‌ను పరిగణలోకి తీసుకున్న బీసీసీఐ.. శ్రేయస్ అయ్యర్ విషయంలో ఎందుకు వివక్ష చూపుతుందని ప్రశ్నిస్తున్నారు. కెప్టెన్సీ దేవుడెరుగు.. సూపర్ ఫామ్‌లో ఉన్న శ్రేయస్ అయ్యర్‌కు భారత టెస్ట్ జట్టులో చోటు లేకపోవడం ఏంటో? తమకు అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ కంటే మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఎవరని ప్రశ్నిస్తున్నారు. శ్రేయస్ అయ్యర్ గనుక పంజాబ్ కింగ్స్‌కు ఐపీఎల్ టైటిల్ అందిస్తే.. అతన్ని టీమిండియా తదుపరి కెప్టెన్ చేయాలనే డిమాండ్ మరింత గట్టిగా వినిపించనుంది.



## రికీ పాంటింగ్ వల్లే ఈ విజయం: శ్రేయస్ అయ్యర్

పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ వల్లే తమ జట్టు క్వాలిఫయర్-1కు అర్హత సాధించిందని ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. కెప్టెన్‌గా పాంటింగ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాడని, తెరవెనుక ఉండి తనను నడిపించాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ క్వాలిఫయర్-1కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. సోమవారం జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో పటిష్టమైన ముంబై ఇండియన్స్‌ను 7 వికెట్లతో చిత్తు చేసిన పంజాబ్ కింగ్స్.. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. రికీ పాంటింగ్‌తో పాటు తమ ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించాడు.'జట్టులోని ప్రతి ఒక్కరూ సరైన సమయంలో పుంజుకున్నారు. తొలి మ్యాచ్ నుంచే పరిస్థితులు ఎలా ఉన్నా గెలవాలనే కసితో ఆడాం. మేము కష్టాల్లో ఉన్నప్పుడు ఆటగాళ్లు ముందుకు వచ్చి బాధ్యత తీసుకున్నారు. సపోర్ట్ స్టాఫ్‌తో పాటు మేనేజ్‌మెంట్‌కు అభినందనలు. ఆటగాళ్లను రికీ పాంటింగ్ అద్భుతంగా చూసుకున్నాడు. ఆరంభంలోనే విజయాలు దక్కడంతో ఆటగాళ్లపై నమ్మకం ఏర్పడింది. జట్టులోని ప్రతీ ఆటగాడితో మాట్లాడాను. కెప్టెన్‌గా ఆటగాళ్లతో మంచి సంబంధం ఉండాలి. డ్రెస్సింగ్ రూమ్‌లో మంచి వాతావరణం ఉంది. ఆరుగురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లతో మేం విజయాలు సాధించాం. ముఖ్యంగా ప్రియాన్ష్ ఆర్య అద్భుతమైన ఆరంభాలు అందించాడు.కుర్రాళ్లంతా ఫియర్‌లెస్‌గా ఉన్నారు. నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తారు. ఆ సన్నాహకాల ఫలితం ఇప్పుడు మైదానంలో కనబడుతోంది. ఇంగ్లిస్ మాత్రమే స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ లేదు. అతను కొత్త బంతిని ఆడటానికి ఇష్టపడుతాడు. అతను మరిన్ని కొత్త బాల్స్ ఆడాలని భావించే నా కంటే ముందు బ్యాటింగ్ పంపించాం. ఈ ప్రయోగం ఫలించింది. అతను విధ్వంసకరమైన ఆటగాడని, మంచి ఇంటెట్‌తో ఆడగలిగే బిగ్ మ్యాచ్ ప్లేయర్ అని మాకు తెలుసు. గత కొన్నేళ్లుగా రికీ పాంటింగ్‌తో నాకు స్నేహం ఉంది. అతను నాకు చాలా స్వేచ్ఛను ఇస్తాడు. బయటి నుంచి వ్యూహాలు అమలు చేయాలని నేను రికీకి చెబుతాను. అతను చెప్పిన చిట్కాలను మైదానంలో అమలు చేస్తాను.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 184 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57) హాఫ్ సెంచరీతో రాణించాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, మార్కో జాన్సెన్, విజయ్‌కుమార్ వైశాఖ్ రెండేసి వికెట్లు తీయగా.. హర్‌ప్రీత్ బ్రార్ ఓ వికెట్ పడగొట్టాడు.అనంతరం పంజాబ్ కింగ్స్ 18.3 ఓవర్లలో 3 వికెట్లకు 187 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ప్రియాన్ష్ ఆర్య(35 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62), జోష్ ఇంగ్లిస్(42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీలతో రాణించారు. మిచెల్ సాంట్నర్(2/41) రెండు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా ఓ వికెట్ పడగొట్టాడు.




# ఐపీఎల్ ఫైనల్‌కు త్రివిధ దళాధిపతులను ఆహ్వానించిన బీసీసీఐ




ముంబై : ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ జూన్ 3వ తేదీన అహ్మదాబాద్‌లో జరగనున్నది. అయితే ఆ ఫైనల్ కు త్రివిధ దళాలకు చెందిన అధిపతులను ఆహ్వానించినట్లు బీసీసీఐ ఇవాళ చెప్పింది. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారతీయ రక్షణ దళాలు ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల స్థావరాలను ఆపరేషన్ సింధూర్‌తో ధ్వంసం చేశారు. వాస్తవానికి ఆ ఆపరేషన్ చేపట్టి సమయంలో ఐపీఎల్ మ్యాచ్‌లను కూడా రద్దు చేసిన విషయం తెలిసిందే.ఇక ఐపీఎల్‌లో ప్లే ఆఫ్స్ దశ ప్రారంభంకానున్నది. ఇవాళ తుది లీగ్ మ్యాచ్ జరగనున్నది. గురువారం క్వాలిఫైయర్ 1 మ్యాచ్ జరగనున్నది. ఆపరేషన్ సింధూర్‌లో ధైర్యసాహసాలను ప్రదర్శించిన సైనికులకు నివాళి అర్పించేందుకు బీసీసీఐ ప్లాన్ వేసింది. దీనిలో భాగంగా ఐపీఎల్ ఫైనల్‌కు త్రివిధ దళాధిపతులను ఆహ్వానించింది. ఆర్మీ, నేవీ, ఎయిర్ డిఫెన్స్‌కు చెందిన టాప్ ఆఫీసర్లను, సైనికులను కూడా ఫైనల్‌కు ఆహ్వానించారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకోనున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.సైనిక దళాల ధైర్యం, తెగువ, నిస్వార్ధ సేవ పట్ల బీసీసీఐ సెల్యూట్ చేస్తుందని సైకియా పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో చూపిన సైనికుల తెగువను ఆయన ప్రశంసించారు. సైనికులు తమ సత్తాతో దేశాన్ని రక్షించినట్లు చెప్పారు. యావత్ దేశ ప్రజలకు ప్రేరణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మన సైనిక దళాలను, హీరోలను గౌరవించాలన్న ఉద్దేశంతో.. ముగింపు వేడుకలను వారికి అంకితం ఇచ్చేందుకు నిర్ణయించామని ఆయన చెప్పారు.

## అందుకే ఈ మ్యాచ్‌లో ఓడిపోయాం: హార్దిక్ పాండ్యా



జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ విజయాన్ని సాధించి క్వాలిఫయర్-1లో ఆడేందుకు అర్హత సాధించింది. ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో విదయం సాధించింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయ 184 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి పంజాబ్ కింగ్స్ 18.3 ఓవర్లలోనే ముంబైని ఓడించింది. ఈ క్రమంలో ముంబై ఓటమిపై ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా కీలక ప్రకటన చేశాడు.ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ, “ఈ పిచ్‌ను బట్టి చూస్తే కనీసం 20 పరుగులు తక్కువ చేశామని అనిపించింది. ఇది క్రికెట్‌లో జరుగుతూనే ఉంటుంది. మేము ఇటీవల మంచి ఆట ఆడుతున్నాం కానీ ఈ రోజు మా ఉత్తమ ఆట ప్రదర్శించలేకపోయాం. అదే మాకు నష్టం చేసిందని హార్దిక్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ అనే పోటీ ఇలాంటి అంచనాలతో నడుస్తుందన్నాడు. ముంబై ఐదుసార్లు టైటిల్ గెలిచిన జట్టు అని.. ప్రతి మ్యాచ్ చాలా కఠినంగా ఉంటుందంటూ చెప్పుకొచ్చాడు. ఒక్కసారి ఒత్తిడి తగ్గిస్తే ప్రత్యర్థులు దాన్ని ఉపయోగించుకుంటారన్నాడు. ఈ మ్యాచ్ ను పాఠంగా తీసుకుని నాకౌట్ దశ కోసం సిద్ధంగా ఉండాలని హార్దిక్ సూచించాడు.ఈ మ్యాచ్ కోసం అశ్వనీ కుమార్ ను తీసుకున్నామని.. సీజన్ అంతా అతడిపై నమ్మకం చూపించామన్నారు. ఈ పిచ్‌పై స్పిన్నర్, పేసర్ కాంబినేషన్ పని చేస్తుందనే భావించామని.. కానీ ఫలితం కోరినట్లు రాలేదన్నాడు. అయినా మా ప్రణాళికలో భాగంగా ఇది ఉండే అంశం అని హార్దిక్ వివరించారు. పరిస్థితులు రెండో ఇన్నింగ్స్ లో మారినట్లుగా అనిపించలేదన్నాడు. పంజాబ్ బ్యాటర్లు అద్భుతంగా ఆడారన్నాడు. తాము అంత గొప్పగా బౌలింగ్ చేయలేకపోయామని.. ఈ క్రమంలో కూడా నష్టం జరిగిందని హార్దిక్ పాండ్యా అభిప్రాయపడ్డాడు. ఇప్పుడు ఎలిమినేటర్ లోకి వెళ్తున్నామని.. అక్కడ మంచి బ్యాటింగ్, బౌలింగ్ తో కూడా అద్భుత ప్రదర్శన అవసరమన్నాడు. ప్రణాళికలపై మళ్లీ పని చేసి సరైన టెంప్లేట్ ఏంటో అర్థం చేసుకుని దాన్ని అమలు చేస్తామన్నాడు.

## ఐపీఎల్‌లోకి తిరిగి రానున్న సురేష్ రైనా.. కోచ్ కీలక ప్రకటన

టీమిండియా మాజీ బ్యాటర్ సురేష్ రైనా చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ముఖ్యమైన పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి సురేష్ రైనా ఈ జట్టు తరపున ఆడాడు. ఇదిలా ఉండగా సురేష్ రైనా ఇప్పుడు రిటైర్ అయ్యాడు. కామెంట్రీ చేస్తూ బిజీగా ఉన్నాడు. ఆదివారం ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తాను మళ్లీ ఐపీఎల్‌లోకి తిరిగి రావడం గురించి కీలక విషయం చెప్పాడు. అయితే ఈ విషయం తనకు తెలియదని చెన్నై కోచ్ అన్నారుసీఎస్కేకు ఐపీఎల్-2025లో అంత గొప్పగా రాణించలేదు. ఈ జట్టు ఈ సీజన్‌లో కేవలం నాలుగు మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచి ప్లేఆఫ్‌కు చేరుకోలేకపోయింది. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో చెన్నై చివరి స్థానంలో నిలవడం ఇదే తొలిసారి. ఇప్పుడు వచ్చే సీజన్‌లో విజయవంతమైన పునరాగమనం చేయాలని సీఎస్కే చూస్తోంది.ధోనీలో ఆ ఫైర్ ఇంకా ఉంది: రాబిన్ ఊతప్ప”ధోనీలో ఆ ఫైర్ ఇంకా ఉంది: రాబిన్ ఊతప్ప”చెన్నై, గుజరాత్ మ్యాచ్ సందర్భంగా సురేష్ రైనా వచ్చే సీజన్‌లో చెన్నైకి తిరిగి రావచ్చని సూచించాడు. రైనా వచ్చే సీజన్‌లో చెన్నై జట్టుకు బ్యాటింగ్ కోచ్ గా రానున్నట్లు పేర్కొన్నాడు. అయితే చెన్నై స్పిన్ బౌలంగ్ కోచ్ ఎస్.శ్రీరామ్‌ను దీని గురించి అడిగినప్పుడు.. తనకు దీని గురించి ఏమీ తెలియదని అన్నాడు. “నాకు తెలియదు. అతను అలా చెప్పి ఉంటే మనం అతడినే అడగాలి” అని గుజరాత్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీరామ్ అన్నాడు.ప్రస్తుతం ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ మైక్ హస్సీ చెన్నై బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు. మైక్ హస్సీ కూడా చాలా కాలం చెన్నై జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆటగాడిగా రిటైర్ అయిన తర్వాత కూడా మైక్ హస్సీ చెన్నైని వదిలి వెళ్లలేదు. బ్యాటింగ్ కోచ్‌గా తిరిగి వచ్చాడు. సురేష్ రైనా చెన్నైకి తిరిగి వస్తాడా లేదా అనేది వచ్చే సీజన్‌లోనే తెలుస్తుంది.అయితే వచ్చే సీజన్ వేలానికి ముందు చెన్నై చాలా మార్పులు చేయవచ్చు. ఈ సీజన్‌లో బాగా రాణించని, ఎటువంటి సామర్థ్యాన్ని చూపించని చాలా మంది ఆటగాళ్లను సీఎస్కే విడుదల చేయవచ్చు. అదే సమయంలో మెరుగైన భవిష్యత్తు కోసం ఆశలు పెట్టుకున్న కొంతమంది యువ ఆటగాళ్లను నిలుపుకునే ఛాన్స్ ఉంది. వీటిలో ఆయుష్ మాత్రే, ఉర్విల్ పటేల్, డెవాల్డ్ బ్రెవిస్ వంటి పేర్లు ఉంటాయి.

# వర్షాకాలంలో ప్రైవేట్ పార్ట్స్ లో దురద నివారించే హోం రెమెడీస్



నిణ వర్షాకాలంలో స్త్రీ, పురుషులిద్దరి ప్రైవేట్ పార్ట్స్‌లో దురదలు సాధారణంగా వచ్చే సమస్య. ఈ రోజుల్లో చెమటలు పట్టడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది, ఫలితంగా దురద లేదా మంట వంటి సమస్యలు వస్తాయి. ప్రైవేట్ భాగాలలో దురద ఇతరుల ముందు అసౌకర్యాన్ని మరియు ఇబ్బందిని కలిగిస్తాయి. ఇది పెద్ద సమస్య కానప్పటికీ, ఈ సమస్యను విస్మరించడం వల్ల ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే కొన్ని హోం రెమెడీస్‌తో ఈ సమస్యను అధిగమించవచ్చు. బహిరంగంగా ఇబ్బంది పడకుండా, ఈ కొన్ని మన వంటగదిలో పదార్థాలను అనుసరించడం ద్వారా మీరు ఈ సమస్యను అధిగమించవచ్చు. కాబట్టి ఈ హోం రెమెడీస్ ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం. ఉద్యోగం దొరకడం లేదా..? అయితే ఈ మంత్రాన్ని పారాయణం చేస్తే ఫలితం మీరే చూస్తారు..!! మిథున రాశి వారికి చురుకుదనం ఎక్కువ..పూర్తి లక్షణాలను తెలుసుకోండి..!! వేప ఆకులు వేపలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇది యాంటీ ఫంగల్, ఇది శరీరంలో ఇన్ఫెక్షన్లు పెరగకుండా నిరోధిస్తుంది. దీనిని ఉపయోగించాలంటే కొన్ని వేప ఆకులను స్నానపు నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయాలి. లేదా వేప ఆకులను నీటిలో వేసి 10 నిమిషాలు ఉడికించాలి. నీరు చల్లబడిన తర్వాత, ఈ నీటితో మీ ప్రైవేట్ భాగాలను కడగాలి. వంట సోడా బేకింగ్ సోడా బాత్ తీసుకోవడం వల్ల ఈస్ట్ ఇన్ఫెక్షన్లు అలాగే దురద నుండి ఉపశమనం పొందవచ్చు. బేకింగ్ సోడా యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉన్నట్లు 2012 ఓ అధ్యయనంలో కనుగొన్నారు. బేకింగ్ సోడా ఈస్ట్ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే కణాలను నాశనం చేస్తుందని 2014 అధ్యయనం కనుగొంది. దీన్ని ఉపయోగించడానికి, మీ స్నానపు నీటిలో అర కప్పు బేకింగ్ సోడా కలపండి మరియు దానిని కరిగించండి. ఇప్పుడు బాత్ టబ్‌లో 10-20 నిమిషాలు కూర్చోండి.చర్మానికి టీ ట్రీ ఆయిల్ టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి దురద మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఇందుకోసం 4 నుంచి 6 చుక్కల టీ ట్రీ ఆయిల్ తీసుకుని ప్రైవేట్ పార్ట్ పై భాగంలో రాసి కొంత సమయం తర్వాత కడిగేయాలి. కొబ్బరి పువ్వు తింటే ఇన్ని ఆరోగ్యప్రయోజనాలా..!! బరువు కూడా తగ్గిస్తుంది ఇంకా ఎన్నో..!! చర్మానికి కొబ్బరి నూనె ప్రైవేట్ పార్ట్స్‌లో మంట మరియు దురద వంటి సమస్యలు ఉంటే గోరువెచ్చని కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. మీరు చేయాల్సిందల్లా కొబ్బరి నూనెను కొద్దిగా వేడి చేసి నేరుగా మీ ప్రైవేట్ భాగాలపై రాయండి. చర్మం దురద కోసం ఆపిల్ సైడర్ వెనిగర్ యాపిల్ సైడర్ వెనిగర్ యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది, ఇది బ్యాక్టీరియా నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. ప్రైవేట్ భాగాల దురద నుండి ఉపశమనం పొందడానికి 1 గ్లాసు నీటిలో 2 టీస్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్ కలపండి. నీరు మరియు ఆపిల్ సైడర్ వెనిగర్ మిశ్రమంతో ప్రతిరోజూ ప్రైవేట్ భాగాలను శుభ్రం చేయండి. ఇది మీకు దురద మరియు ప్రైవేట్ మొటిమల నుండి కూడా ఉపశమనం ఇస్తుంది.

పెళ్లైన 3 నిమిషాలకే పెళ్లి పెటాకులైంది..ఎందుకో తెలుసా?వరుడు ఆపని చేయడం వల్లే.. ఆహారంలో పెరుగు మరియు తేనెను ఉపయోగించడం పెరుగులో ప్రీబయోటిక్స్ ఉంటాయి, ఇవి ప్రైవేట్ భాగాలలో దురద మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. పెరుగులో తేనె కలపడం రెండు విధాలుగా పనిచేస్తుంది. మొదటిది, తేనెలో నొప్పిని తగ్గించే శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. అదే సమయంలో, పెరుగులో దురదను తగ్గించే ప్రీబయోటిక్స్ ఉంటాయి. అదనంగా, ఇది బ్యాక్టీరియా అసమతుల్యతను సరిచేయడంలో సహాయపడుతుంది, తద్వారా మీరు ఈస్ట్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదంలో ఉండరు. మీరు పెరుగు మరియు తేనె మిశ్రమాన్ని తినవచ్చు. అలాగే ఈ రెండు పదార్థాలను మిక్స్ చేసి ప్రైవేట్ పార్ట్ పై భాగంలో అప్లై చేయడం వల్ల శీఘ్ర ఫలితాలు పొందవచ్చు. ఇది మీకు త్వరలో ఉపశమనం కలిగిస్తుంది.

## వర్షాకాలంలో శరీర దుర్వాసన: చెమట వాసనను వదిలించుకోవడానికి చాలా సింపుల్ టిప్స్..ఇలా చేస్తే చాలు..

వేసవి రోజుల్లో శరీరం చాలా చెమట పడుతుంది. దీని వల్ల శరీరం చెమట వాసన వస్తుంది. వర్షాకాలంలో కూడా ఇదే సమస్య ఎదురవుతోంది. వాతావరణంలో తేమ కారణంగా, చెమట పట్టిన తర్వాత చర్మం జిడ్డుగా మరియు జిగటగా మారుతుంది. వర్షాలు కురిసిన తరువాత, వాతావరణం ప్రతిచోటా చల్లగా ఉంటుంది, కానీ వాతావరణంలోని తేమ యొక్క ప్రభావాలు చెమటకు దారితీస్తాయి. చెమట పట్టిన తర్వాత శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. వర్షాకాలంలో డయేరియా ప్రమాదం, ఈ హోం రెమెడీస్ తక్షణ ఉపశమనాన్ని అందిస్తాయి స్వేద గ్రంధుల నుండి విడుదలయ్యే చెమటకు వాసన లేదా సువాసన ఉండదు. కానీ చర్మంలోని బ్యాక్టీరియా చెమటతో తాకినప్పుడు శరీర దుర్వాసన మొదలవుతుంది. అప్పుడు చెమటతో కూడిన మరియు దుర్వాసనతో కూడిన పదార్థాలు ఉత్పత్తి అవుతాయి. ఈ కారణంగా శరీరం దుర్వాసన వస్తుంది. మీరు ఈ విధంగా మాట్లాడటం ఖచ్చితంగా మీ భాగస్వామిని బాధపెడుతుంది కన్యారాశి వారికి జులై 31 వరకు కనక వర్షం..!! శరీర వాసన బ్రోకలీ, రెడ్ మీట్, క్యాబేజీ లేదా ఆల్కహాల్ వంటి అనేక ఆహారాలపై ఆధారపడి ఉంటుంది. శరీర దుర్వాసనను నివారించడానికి మీరు ఇంటి నివారణలను తీసుకోవచ్చు. ఇంట్లో ఇలా చేయడం వల్ల శరీరం చెమట వాసన రాదు. చెమట నుండి నోటి దుర్వాసన రాకుండా ఉండాలంటే ఎలాంటి హోం రెమెడీస్ ఫాలో చేయాలో తెలుసుకుందాం.. నిమ్మరసం బేకింగ్ సోడాను నిమ్మరసంలో మిక్స్ చేసి ఈ పేస్ట్‌ను చంకలపై అప్లై చేయాలి. 10 నుంచి 15 నిమిషాల పాటు అలాగే



ఉంచి చంకలను శుభ్రం చేసుకోవాలి. నిమ్మకాయలోని గుణాలు అండర్ ఆర్మ్ దుర్వాసనను తగ్గించడంలో సహాయపడతాయి. మిగిలిన నిమ్మకాయ పేస్ట్‌ను చర్మంపై రాయవద్దు. కరకరలాడే చకోడీలు.. వేల ఏళ్లుగా చేస్తున్న టేస్టీ డిష్..!! గ్రీన్ టీ బ్యాగ్ గ్రీన్ టీ శరీరానికి అవసరమైన ప్రయోజనకరమైన లక్షణాలను కలిగి ఉంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో సహాయపడతుంది. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీరం లోపలి నుండి శుభ్రం అవుతుంది. వర్షపు రోజులలో చెమట వాసనను నివారించడానికి మీరు గ్రీన్ టీని తీసుకోవచ్చు. అలాగే గ్రీన్ టీని గోరువెచ్చని నీటిలో నానబెట్టి కొద్దిసేపు చంకలో ఉంచి చంకను నీటితో శుభ్రం చేసుకోవాలి.

నేటి రాశి ఫలాలు: ఈరోజు ధనుస్సు రాశివారికి అదృష్టం!మిథున, కుంభ రాశులకి సూపర్ గా ఉంటుంది.మిగతా రాశుల పరిస్థితి రోజ్ వాటర్ రోజ్ వాటర్ చర్మ సంబంధిత సమస్యలను నయం చేయడానికి ఉపయోగిస్తారు. రోజ్ వాటర్ చర్మ రంధ్రాలను తగ్గిస్తుంది మరియు కొన్ని చుక్కల రోజ్ వాటర్ ను ఆపిల్ సైడర్ వెనిగర్ తో కలపండి. తర్వాత ఈ నీటిని స్ప్రే బాటిల్‌లో నింపాలి. ఈ మిశ్రమాన్ని చంకలకు అప్లై చేయడం వల్ల చంకల్లోని దుర్వాసన తగ్గుతుంది. రోజ్ వాటర్ యొక్క తేలికపాటి సువాసన శరీర దుర్వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చెమట వల్ల వచ్చే శరీర దుర్వాసనను తగ్గించడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ ఉపయోగించండి. ఇది చంకలోని బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ ను నీళ్లలో కలిపి చంకలపై అప్లై చేయాలి. హైడ్రేటెడ్ గా ఉండండి వేసవిలో లాగే వర్షాకాలంతో సరిగా నీళ్ళు తాగరు.దాంతో శరీరం డీహైడ్రేషన్ కు గురి అవుతుంది. చెమట దుర్వాసన వస్తుంది. కాబట్టి రోజులో దాహం కాకపోయినా తగినంత నీరు తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. దాంతో చెమటను పలుచన చేసి, దాని దుర్వాసనను తగ్గిస్తుంది. స్పైసీ ఫుడ్స్ తినడం మానుకోండి ఉప్పు, కారం మరియు మసాలా ఆహారాలు శరీరంలో వేడిని పెంచుతాయి, ఇది మరింత చెమటకు దారితీస్తుంది. వర్షాకాలంలో, చెమట మరియు శరీర దుర్వాసనను తగ్గించడానికి తేలికైన పని, కారం, మసాలాలు లేని భోజనం తినడానికి ప్రయత్నించండి. రెగ్యులర్ స్నానం వర్షాకాలంలో, సరైన పరిశుభ్రతను నిర్వహించడం చాలా ముఖ్యం. వేసవి కాలంలో మాదిరిగానే రోజుకు కనీసం రెండుసార్లు స్నానం చేయడం వల్ల చెమట మరియు బ్యాక్టీరియాను


## వర్షాకాలంలో జుట్టు రాలడాన్ని నివారించడానికి ఈ ఐదు న్యాచురల్ హెయిర్ ఆయిల్స్




వేసవి తర్వాత వర్షాకాలం ప్రారంభం అయింది మరియు ఈ సీజన్ జుట్టు రాలడానికి కారణం అవుతుంది. గాలిలో తేమ మరియు హుముడిటి కారణంగా, మూలాలు బలహీనంగా మారతాయి మరియు మన జుట్టు రాలిపోయే అవకాశాలు పెరుగుతాయి. పోషకాహారం మరియు జీవనశైలి మన జుట్టును ఎంత ప్రభావితం చేస్తుందో, వాతావరణం కూడా సమాన పాత్ర పోషిస్తుంది. మీరు జుట్టు రాలడం సమస్యతో పోరాడుతున్నట్లయితే, రుతుపవనాలు మీకు మరింత దారుణంగా మారవచ్చు. కాబట్టి మీరు మీ జుట్టు గురించి చాలా ఆందోళన చెందుతుంటే, జుట్టు మొదళ్లకు అవసరమైన పోషణను ఇవ్వండి. ఈ సంవత్సరం శ్రావణ మాసం ఎప్పుడు ప్రారంభం అవుతుంది? శ్రావణ సోమవారాలు ఎన్ని వచ్చాయి? ప్రాముఖ్యత ఏంటి జుట్టు మూలాలకు బలం మరియు పోషణను అందించడానికి నూనెను రాయడం అనేది అత్యంత ప్రసిద్ధి చెందిన ఔషధాలలో ఒకటి కాబట్టి, ఈ వర్షాకాలంలో బలమైన మెరిసే జుట్టును పొందడానికి ఈ నూనెలను మీ జుట్టుకు రాయడం ప్రయత్నించండి. పక్క చూపులకు.. పక్కా కారణాలు ఇవే..!! 1) ఎర్ర ఉల్లిపాయ నూనె ఎర్ర ఉల్లిపాయ నూనె దాని అద్భుతమైన ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది స్కాల్ప్ యొక్క జూఊ స్థాయిని నిర్వహించడంలో సహాయపడుతుంది మరియు తద్వారా జుట్టుకు బలాన్ని అందిస్తుంది. వర్షాకాలంలో ప్రజల అత్యంత సాధారణ సమస్య అయిన చుండ్రు మరియు చిట్లిన జుట్టుతో వ్యవహరించడంలో కూడా ఇది సహాయపడుతుంది. 2) భృంగరాజ్ ఆయిల్ జుట్టు రాలడం సమస్యకు ఆయుర్వేదంలో కొన్ని అద్భుతమైన నివారణలు ఉన్నాయి. బృంగరాజ్ నూనె యొక్క మంచితనం జుట్టు పల్చబడటం మరియు బట్టతల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. బృంగరాజ్ జుట్టు కుదుళ్లను పోషించడంలో సహాయపడుతుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను కూడా పెంచుతుంది. పెళ్లైన 3 నిమిషాలకే పెళ్లి పెటాకులైంది..ఎందుకో తెలుసా?వరుడు ఆపని చేయడం వల్లే.. 3) కొబ్బరి నూనె కొబ్బరి నూనె జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు మరియు ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి తలకు లోతైన పోషణను అందించడంలో సహాయపడతాయి. ఇది తలకు చేరితే, జుట్టును బలపరుస్తుంది, అంతే కాదు, జుట్టు పొడిబారడాన్ని ఎదుర్కోవడంలో కొబ్బరి నూనె కూడా చాలా మంచిదని రుజువు చేస్తుంది. కన్యారాశి వారికి జులై 31 వరకు కనక వర్షం..!! 4) లావెండర్ ఆయిల్ కొబ్బరి పువ్వు తింటే ఇన్ని ఆరోగ్యప్రయోజనాలా..!! బరువు కూడా తగ్గిస్తుంది ఇంకా ఎన్నో..!! లావెండర్ ఆయిల్ వర్షాకాలంలో ఉత్తమమైన నూనెలలో ఒకటి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు స్కాల్ప్ డ్రై మరియు దురదను నివారిస్తుంది. గరిష్ట ప్రయోజనాల కోసం లావెండర్ నూనెను ఇతర ముఖ్యమైన నూనెలతో కూడా కలపవచ్చు. 5) మస్టర్డ్ ఆయిల్ సీజన్ ఏదైనప్పటికీ, ఆవాల నూనె మసాజ్ మీ మనస్సును రిలాక్స్ చేస్తుంది మరియు ఒత్తిడి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది రక్త ప్రసరణను పెంచుతుంది, ఇది మూలాలకు పోషణను ప్రవహిస్తుంది. ఇది కాకుండా, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాల కారణంగా ఆవాల నూనె రుతుపవనాలకు కూడా సరైనది.

## కొబ్బరి పువ్వు తింటే ఇన్ని ఆరోగ్యప్రయోజనాలా..!! బరువు కూడా తగ్గిస్తుంది ఇంకా ఎన్నో..!!

కొబ్బరి పువ్వు, ఆహారపరంగా సూపర్ ఫుడ్‌గా చెప్పుకోవచ్చు. మనం గుడిలో కొబ్బరికాయ కొట్టినప్పుడు ఎప్పుడో ఒకసారి మనకు ఈ కొబ్బరి పువ్వు కనిపిస్తుంది. కానీ కొబ్బరి పువ్వును ఉన్న కొబ్బరికాయలను మార్కెట్లో ప్రత్యేకంగా అమ్ముతారు. ఈ కొబ్బరి పువ్వును కూడా ప్రత్యేకంగా అమ్మడం జరుగుతుంది. అయితే భారత దేశంలో కేవలం కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే మనకు కొబ్బరి పువ్వు ఎక్కువగా కనిపిస్తుంది. కేరళలో కొబ్బరి పువ్వు ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. కొబ్బరి పంటలు ఎక్కువగా ఎక్కడ ఉన్నా అక్కడ కొబ్బరి పువ్వు మనకు కనిపిస్తుంది. కన్యారాశి వారికి జులై 31 వరకు కనక వర్షం..!! మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొబ్బరి పువ్వును పండిస్తారు. తూర్పు గోదావరి, విశాఖ పట్నం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ కొబ్బరి పంటలను మనం ఎక్కువగా చూడవచ్చు. అయితే ఈ కొబ్బరి పువ్వులో ఎన్నో పోషకాలుంటాయ్, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు మనకు అందిస్తుంది. దీనిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం. : రెండు తలలు 4 కాళ్లు 4 చేతులతో శిశువు జననం..!! కొబ్బరి పువ్వులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వు కలిగి ఉంటాయ్. ముఖ్యంగా విటమిన్ అ, విటమిన్ ః1, విటమిన్ ః5, విటమిన్ ః6, విటమిన్ ఇ లను సమృద్ధిగా కలిగి ఉంటుంది. అలాగే పొటాషియం, ఐరన్ మరియు మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఇందులో పుష్కలంగా ఉన్నాయ్. కొబ్బరి పువ్వులో ఉన్న మధ్యమ గొలుసు ట్రైగ్లిసెరైడ్లు (ఓఅబ) ఆరోగ్యకరమైన కొవ్వులుగా పరిగణించబడతాయి. ఇవి శరీరంలో చాలా తేలికగా జీర్ణమవుతాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు, మెటబాలిజాన్ని వేగవంతం చేయడంలో కూడా సహాయపడుతుంది. కొబ్బరి పువ్వులో ఉండే లౌరిక్ ఆమ్లం శరీరానికి యాంటీ ఫంగల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను అందిస్తుంది. ఇది ఇమ్యూనిటీని పెంపొందించడంలో, వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో, మలబద్ధకం సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. ఫైబర్ సమృద్ధిగా ఉండటం వలన సులభంగా జీర్ణమవుతుంది. హృదయ ఆరోగ్యం: పాము విషం మందుల తయారీలోనే కాదు.. ఇలా కూడా ఉపయోగిస్తారు..!! కొబ్బరి పువ్వులో ఉన్న ఓఅలు గుండెకు మేలు చేస్తాయి. ఇవి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఉంటాం. ఇవి ఇన్‌స్టాంట్ ఎనర్జీని అందించి, ఆకలి నియంత్రణలో సహాయపడతాయి. కొబ్బరి పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది చర్మంలో తేమను నిలుపుకోవడానికి, వృద్ధాప్య ఛాయలను, ముడతలను తగ్గించడానికి, ఇతర చర్మ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వులో ఉండే కొవ్వు ఆమ్లాలు మెదడు పనితీరును మెరుగుపరచడంలో, ఘ్నాపక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. న్యూరో డిజెనరేటివ్ వ్యాధుల బారిన పడకుండా చేస్తాయ్. కొబ్బరి పువ్వును వర్కౌట్ చేసే ముందు తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది. దీని వల్ల వర్కౌట్ మరింత బాగా చేయడానికి వీలు కలుగుతుంది.






# భైరవం ఫస్ట్ కాపీ.. అవుట్ పుట్ తో టీమ్ ఫుల్ హ్యాపీ!

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మెయిన్ రోల్ లో నటిస్తున్న మూవీ భైరవం. మరో ఇద్దరు హీరోలు మంచు మనోజ్, నారా రోహిత్ కీలక పాత్రలు పోషించిన ఆ సినిమాకు విజయ్ కనకమేడల దర్శకత్వం వహించారు. తమిళంలో సూరి హీరోగా వచ్చిన గరుడన్ మూవీకి రీమేక్ గా తెరకెక్కించారు. మెయిన్ కాన్సెప్ట్ ను తీసుకుని తెలుగు నేటివిటీ తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి రూపొందించిన ఆ సినిమాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కె.కె. రాధామోహన్ గ్రాండ్ గా నిర్మించారు. డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్లుగా నటించారు. జయసుధ, అజయ్, సందీప్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు ఇప్పటికే మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా.. సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. టీజర్, ట్రైలర్, సాంగ్స్, పోస్టర్స్ అన్నీ సాలిడ్ రెస్పాన్స్ అందుకున్నాయి. దీంతో మూవీ కచ్చితంగా హిట్ అవుతుందనే భావన అందరిలో ఉంది. హీరోలు శ్రీనివాస్, మనోజ్, రోహిత్.. భైరవంతో గట్టి కమ్ బ్యాక్ ఇస్తారని అంతా అంచనా వేస్తున్నారు. అయితే రీసెంట్ గా మూవీ టీమ్.. భైరవం ఫైనల్ కాపీని చూసింది. అవుట్ పుట్ తో చాలా సంతోషంగా ఉంది. అదే సమయంలో సెలబ్రేషన్స్ కూడా జరుపుకుంది. అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్ లో ఉన్న సాయి శ్రీనివాస్ కేక్ ను కట్ చేశారు. ఆ తర్వాత డైరెక్టర్ విజయ్ సహా పలువురికి కేక్ తినిపించారు. అనంతరం మార్క్ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. వివిధ రకాల బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. మూవీతో హిట్ కొట్టనున్నామనే సంతోషం.. బెల్లంకొండ ముఖంలో బాగానే కనిపిస్తుంది. కాగా, ఇటీవల సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తి కాగా, సభ్యులు నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిందని టాక్ వినిపించింది. మెయిన్ గా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటనకు విజిల్స్ పడతాయని చెప్పారట. అయితే మే 30న పెద్దగా సినిమాల రిలీజులు లేవు.. కాబట్టి కాస్త పాజిటివ్ టాక్ వస్తే చాలు.. భైరవం దూసుకుపోవడం పక్కా. మరేం జరుగుతుందో వేచి చూడాలి.






# 3 రోజెస్ సీజన్ 2... బెట్టింగ్ భోగి ఎంట్రీతో ఫన్ వేరే లెవెల్!




టాలీవుడ్ హీరోయిన్స్ పాయల్ రాజ్ పుత్, ఈషా రెబ్బా, పూర్ణ మెయిన్ రోల్స్ లో నటించిన 3 రోజెస్.. ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యి ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. 2021లో రిలీజ్ అయిన 3 రోజెస్ సిరీస్ సూపర్ రెస్పాన్స్ అందుకుంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో వచ్చిన ఆ సిరీస్ కు యూత్ బాగా అట్రాక్ట్ అయిపోయారు. ఇప్పుడు 3 రోజెస్ సీజన్ 2 రానున్న సంగతి విదితమే. సీజన్ 2కు రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా.. కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహిస్తున్నారు. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కే ఎన్ గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. అయితే అనౌన్స్మెంట్ టీజర్ ను ఉమెన్స్ డే సందర్భంగా మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేయగా.. అందరినీ ఆకట్టుకుంది.అయితే అనౌన్స్మెంట్ టీజర్ తో సీజన్ సీక్వెల్ పై క్యూరియాసిటీ పెంచారు మేకర్స్. హర్ష, ఈషా రెబ్బ అనౌన్స్మెంట్ టీజర్ లో కనిపించగా.. సీక్వెల్ లో పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ఉండరని అర్థమవుతోంది. అదే సమయంలో ఇప్పుడు మేకర్స్ మరో అప్డేట్ ఇచ్చారు. 3 రోజెస్ సీక్వెల్ లో కమెడియన్ సత్య భాగమైనట్లు తెలిపారు. బెట్టింగ్ సత్యగా నటించనున్నట్లు అనౌన్స్ చేశారు. సిల్వర్ స్క్రీన్ ను రూల్ చేసిన ఆయన.. ఇప్పుడు ఓటీటీలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. సీజన్ 2లో సత్య ఉండడంతో కామెడీ మరో మలుపు తిరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ గ్లింప్స్ రిలీజ్ చేశారు ఐపీఎల్ మ్యూజిక్ తో స్టార్ట్ అయిన గ్లింప్స్ తో సత్యను పరిచయం చేశారు మేకర్స్. అతడు ఐపీఎల్ మ్యాచుల్లో బెట్టింగ్స్ వేస్తుంటాడు. బెట్టింగ్ వద్దని అందరూ చెబుతున్నా.. తనదైన రీతిలో బెట్స్ కాస్తుంటారు. కొన్ని మ్యాచ్ ల తర్వాత రూ.10 లక్షలు నష్టపోతారు. దీంతో అందరినీ డబ్బులు అడుగుతుంటారు. ఏదో మ్యాజిక్ చేయాలని అంటుంటారు. గ్లింప్స్ బట్టి సత్య మంచి కామెడీ అందించనున్నారని క్లియర్ గా తెలుస్తోంది. సీజన్ 2పై అంచనాలు కూడా పెరుగుతున్నాయని చెప్పాలి. మొత్తానికి సరైన నటుడిని రంగంలోకి దించారు మేకర్స్. ప్రస్తుతం గ్లింప్స్ వైరల్ గా మారి.. అందరినీ మెప్పిస్తోంది. కాగా, సీజన్ లో వైవా హర్ష, కుషిత కల్లపు సహా పలువురు నటిస్తున్నారు. మరి సీజన్ ఎప్పటి నుంచి స్ట్రీమింగ్ అవుతుందో వేచి చూడాలి.

# హృతిక్-తారక్ మధ్య సిసలైన వార్ డేట్ ఫిక్స్!



హృతిక్ రోషన్– ఎన్టీఆర్ మధ్య వార్ ఎలా ఉంటుంది? అన్నది ఒక్క టీజర్ తోనే రుచి చూపించారు. అసలైన ట్రైలర్ రిలీజ్ అయితే ఆ విధ్వంసం ఊహకి కూడా అందదు. సినిమాలో ఇద్దరి పాత్రల మధ్య తగ్గాఫ్ వార్ నెక్ట్స్ లెవల్లో ఉంటుంది. వీటన్నింటిని మించిన సిసలైన పోరు మాత్రం అంతకు మించి ఉంటుంది. ఇప్పుడా పోరుకు హీరోలిద్దరు రెడీ అవుతున్నారు. ఇరువురు స్టూడియోలో తలపడటానికి సంసిద్ధమవుతున్నారు. ఆ అరుదైన ఘట్టాన్ని చూడటానికి చిత్ర యూనిట్ సైతం ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తోంది. ఆ పోరు ఏంటన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మార్చిలో ముగించాల్సిన పాట షూట్ జూన్ కి వెళ్లిన సంగతి తెలిసిందే. హృతిక్ రోషన్ కాలికి గాయం కావడంతో ఇద్దరు కలిసి చేయాల్సిన పాట చిత్రీకరణ వాయిదా పడింది. అప్పటి నుంచి హృతిక్ గాయం నుంచి కోలుకునే పనిలో ఉన్నాడు.ఇప్పుడాయన గాయం నుంచి పూర్తిగా కోలుకోవడంతో జూన్ లో పాట చిత్రీకరించడానికి సన్నాహాలు చేస్తు న్నారు. జూన్ చివరి వారంలో అంధేరీలోని యష్ రాజ్ స్టూడియోలో ఈ పాట చిత్రీకరణ జరుగుతుంది. ఈ పాట కోసం ప్రత్యేకంగా ఓ భారీ సెట్ ను సిద్ధం చేస్తున్నారు. ఈ పాట కోసం హృతిక్..తారక్ ఇద్దరు జూన్ మొదటి వారం నుంచి రిహార్సల్స్ మొదలు పెడతారు. ఓ ప్రముఖ కొరియోగ్రాఫర్ ఈ పాటను కంపోజ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. టాకీ పార్ట్ కు సంబంధించి 10 రోజుల చిత్రీకరణ పెండింగ్ లో ఉంది. చివరి షెడ్యూల్ తో ఇది పూర్తవుతుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఇప్పటికే ప్రారంభమయ్యాయి. చిత్రీకరణ పూర్తయినంత వరకూ సీజీ పూర్తి చేస్తున్నారు. భారీ యాక్షన్ సన్నివేశాలుండటంతో టెక్నికల్ గా వర్క్ ఎక్కువగానే ఉంది. అన్ని పనులు పూర్తి చేసి ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# కన్నప్ప సీన్స్ ఉన్న హార్డ్ డిస్క్ మిస్ అయిందా? ఏం జరిగింది?

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప మరికొద్ది రోజుల్లో రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటున్న ఆ మూవీ జూన్ 27వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నార్త్ టు సౌత్ అనేక మంది స్టార్ నటీనటులు భాగమైన ఆ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. అదే సమయంలో కన్నప్ప మూవీకి సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్న హార్డ్ డ్రైవ్ పట్టుకుని ఇద్దరు పరారయ్యారన్న వార్తలు ఒక్కసారిగా గుప్పుమన్నాయి. కంటెంట్ ఉన్న హార్డ్ డిస్క్ ను ముంబైకు చెందిన వీఎఫ్ ఎక్స్ కంపెనీ.. హైదరాబాద్ కు కొరియర్ లో పంపింది. ఆ హార్డ్ డిస్క్ ను ఆఫీస్ బాయ్ రఘు తో పాటు మరో మహిళ దాచేశారు అని అంటున్నారు. దీంతో వారిద్దరూ తప్పించుకుని తిరుగుతుండగా.. ఫిల్మ్ నగర్ పోలీసులకు కన్నప్ప ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఎవరి మార్గదర్శకత్వంలో సినిమా నష్టం కలిగించాలనే దురుద్దేశంతో రఘు, చరితలు కలిసి ఇలా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. రంగంలోకి దిగారు. సినిమాలో కీలక కంటెంట్ ఉందని విజయ్ కుమార్ ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే హార్డ్ డిస్క్ మిస్ అవ్వడం నిజమేనని.. కానీ అందులో ఏ కంటెంట్ అనేది ఇంకా తెలియదని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి ప్రమోషన్స్ నిర్వహిస్తున్న మేకర్స్ కు హార్డ్ డిస్క్ వ్యవహారం తలనొప్పిగా మారిందని చెప్పాలి. కన్నప్ప రోల్ లో మంచు విష్ణు కనిపించనున్నారు. మహా శివుడి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ నటించారు. కాజల్ అగర్వాల్ పార్వతీ దేవిగా యాక్ట్ చేశారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ వంటి పలువురు భారీ స్టార్స్ భాగమయ్యారు. మహాభారతం ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను డైలాగ్ కింగ్ మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మించారు. స్టీఫెన్ దేవసి ఆ చిత్రానికి మ్యూజిక్ అందించారు. గ్రాండ్ విజువల్స్ అండ్ భారీ వీఎఫ్ఎక్స్ సినిమాలో ఇప్పటికే ఉండనున్నట్లు క్లారిటీ వచ్చేసింది. మరి మంచు విష్ణు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కన్నప్ప ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**